RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :200 సోమవారం , నవంబర్ 10, 2025, పేజీలు -20 వెల :5/-

# ఐటమ్ సాంగ్‌కి కేటీఆర్ ప్రచారానికి తేడా లేదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సినిమాలలో ఐటమ్ సాంగ్ ఉన్నట్టు కేటీఆర్ ప్రచారం చేస్తున్నారు. పుష్పలో శ్రీలీల ఐటమ్ సాంగ్‌కి కేటీఆర్ ప్రచారానికి తేడా లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీట్ ది ప్రెస్‌లో సీఎం పాల్గొని మాట్లాడారు..రెండేళ్ల మా పాలన పదేళ్ల వాళ్ళ పాలనకు పోల్చండి. మొత్తానికి 8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాకు అప్పగించారు కేసీఆర్. తాడు తెగితే పాతాళంలో పడే పరిస్థితికి తెచ్చారు. కాళేశ్వరం లేకున్నా.. దేశంలోనే అత్యధికంగా వరి ధాన్యం దిగుబడి వచ్చింది. ఉమ్మడి రాష్ట్రాల్లో కూడా ఈ స్థాయిలో ఉత్పత్తి లేదు. లక్ష 86 వేల కోట్లు సాగు నీటి కాంట్రాక్టర్స్ కి ఖర్చు చేశారు. కానీ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. 27 వేల కోట్లు పాలమూరు ఎత్తిపోతలకు ఖర్చు చేశారు. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. ఉస్మానియా ఆసుపత్రి కొత్తది కట్టలేదు.. కూలిపోతే పరిస్థితి వచ్చింది అన్నా.. పట్టించుకోలేదు.. ఏడాదిన్నరలో కమాండ్ కంట్రోల్ సెంటర్.. సెక్రటేరియట్.. కట్టుకున్నాడు.. కేటీఆర్ దశనే సక్కగా లేకుంటే.. -మిగతా2లో



## ఓట్ల చోరీని కప్పిపుచ్చడానికి

# సర్ ప్రక్రియ

**తెలంగాణపత్రిక ప్రతినిధి:** ఓట్ల చోరీతో ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలకు ప్రమాదం పొంచి ఉందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. మధ్యప్రదేశ్ పర్యటనలో భాగంగా పాంచ్‌మరి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం 25లక్షల ఓట్లు చోరీ అయ్యాయని ఆయన ఆరోపించారు. ఎనిమిది మందిలో ఒకరు ఓటు చొప్పున ఓటర్ జాబితాలో పేర్లు గల్లంతు అయ్యాయన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్గడ్, మహారాష్ట్రల్లో ఇదే తంతు జరిగిందని, ఓట్ల చోరికి బీజేపీతో పాటు కేంద్ర ఎన్నికల సంఘం భాగస్వామ్యముందని ఆరోపించారు. ఓట్ల చోరీపై తమ వద్ద అనేక ఆధారాలు ఉన్నాయని, త్వరలోనే అవి బయటపెడతామన్నారు. -2లో

## రెడ్‌జోన్‌లో ఢిల్లీ వాయు కాలుష్యం



**తెలంగాణపత్రిక ప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. శనివారం అనేక ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచిక 400 స్థాయిని దాటడంతో.. నగరం రెడ్‌జోన్ లోకి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. ఇక ఆదివారం కూడా అదే పరిస్థితి కొనసాగింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం.. ఇవాళ ఉదయం ఢిల్లీ – ఎన్‌సీఆర్ ప్రాంతంలో ఓవరాల్ ఏక్యూఐ 361గా నమోదైంది. -2లో

## కోటి దీపోత్సవానికి రాష్ట్ర పండుగ హెూదా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో భక్తి టీవీ ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది నుంచి 'రాష్ట్ర పండుగ'గా, అధికారిక ఉత్సవంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన తన అర్ధాంగితో -2లో

## ఆంగోలాలో భారత రాష్ట్రపతికి ఘన స్వాగతం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆంగోలాలో ఘన స్వాగతం లభించింది. ఆ దేశాధ్యక్షుడు జోయో మాన్యువల్ గొన్కాల్వ్స్ లౌరెన్కో భారత్ రాష్ట్రపతిని స్వయంగా ఆహ్వానించారు. ఆదివారం ఆదేశ రాజధాని లువాండాలో సైనిక వందనంతో గౌరవించారు. విదేశీ పర్యటనలో భాగంగా రెండు రోజులు-మిగతా2లో



# ముగిసిన ఎన్నికల ప్రచారం

**తెలంగాణపత్రికప్రతినిధి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారం ఇవాళ సాయంత్రం ముగిసింది. మరో రెండు రోజుల్లో పోలింగ్ జరగనుంది. 6 గంటల తర్వాత స్థానికేతరులు నియోజకవర్గం వదిలి వెళ్లాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. జూబ్లీహిల్స్ పరిధిలో వైన్స్, పబ్బులు మూసివేయాలని ఆదేశించింది.నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి -మిగతా2లో




## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. ఫోన్ కాల్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఇంటరాక్షన్‌తోనే సైబర్ కేటుగాళ్లు నేరాలు చేస్తున్నారని తెలిపారు. పాత నేరస్థుల మాదిరిగానే కొత్త నేరస్థులు కూడా డేటాను సులభంగా సేకరిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎవరు ధనవంతులు..? ఏ లొకేషన్‌లో ఎవరూ ఉంటారు..? వయస్సు, లింగం వంటి వివరాలు అన్నీ తెలుసుకొని..వారినే లక్ష్యంగా సైబర్ మోసగాళ్లు ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇది సాధారణ సమస్య కాదని.. ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని పేర్కొన్నారు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి. హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్‌క్రైమ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్ హాజరయ్యారు. -మిగతా2లో




## నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా కేంద్రంలోని కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డులో వర్సిటీ విద్యార్థులతో శనివారం రాత్రి చాయ్ పే చర్చ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి చాయ్ తాగి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు, ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు ఇతర అంశాల గురించి చర్చించారు.ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలపై మాట్లాడారు. తన రాజకీయ భవిష్యత్ కన్నా ప్రజలకు మంచి జరగాలన్నదే తన ఉద్దేశమని కవిత ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై కచ్చితంగా పోరాటం చేస్తానని.. వారికి అండగా ఉంటానని హామీ -మిగతా2లో



## జపాన్‌కు సునామీ హెచ్చరిక

**తెలంగాణపత్రికప్రతినిధి:** జపాన్ ఉత్తర ప్రాంతాలను ఆదివారం శక్తివంతమైన భూకంపం కుదిపేసింది. జపాన్ వాతావరణ సంస్థ ప్రకారం ఆ తరువాత కూడా మరికొన్ని ప్రకంపనలు నమోదయ్యాయి. దీంతో సునామీ హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం 6.7 తీవ్రతతో ఉన్న ఈ భూకంపం జపాన్ ఇవాటే ప్రిఫెక్చర్ తీరానికి సమీపంగా, సముద్ర మట్టం నుండి సుమారు 10 కిలోమీటర్ల లోతులో సంభవించింది.ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి నష్టంపై నివేదికలు లేవు. అలాగే, ఆ ప్రాంతంలోని రెండు అణు విద్యుత్ కేంద్రాల్లో ఎలాంటి అసాధారణతలు గమనించలేదని అధికారులు తెలిపారు. వాతావరణ సంస్థ ఉత్తర తీరప్రాంతాలకు గరిష్టంగా ఒక మీటరు ఎత్తు వరకు సునామీ వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. భూకంపం వచ్చిన గంట తర్వాత కూడా -మిగతా2లో

# చలి మొదలైంది బాబోయ్.!

**తెలంగాణపత్రికప్రతినిధి:** తెలంగాణను మొన్నటిదాకా భారీ వర్షాలు కుదిపేశాయి. ఆ వర్షాల తాకిడికి చేతికొచ్చిన పంటలన్నీ నీటి మునిగి రైతులను కూడా కన్నీటిలో ముంచేశాయి. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం తెలంగాణను చలి వణికిస్తోంది. ఉదయం 7 గంటలకు కూడా సూర్యుడు ఉదయించడం లేదు. పొద్దంతా ఎండ బాగా ఉంటోంది. కానీ సాయంత్రం 5 గంటల సమయానికే పొద్దుపోయి, చలి తీవ్రత పెరుగుతోంది. అయితే తాజాగా వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర తెలంగాణలోని జిల్లాలలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలతో చలి తీవ్రత పెరుగుతుందని తెలిపింది. ఈ నెల 11 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చలి గరిష్ట స్థాయిలో ఉండబోతోందని వాతావరణ శాఖ నిపుణులు వెల్లడించారు. సాయంత్రం 6 గంటల లోపు ప్రజలు ఇండ్లలోకి చేరుకోవాలని వారు సూచించారు. మరీ ముఖ్యంగా చిన్నారులు, వృద్దులు జాగ్రత్తగా ఉండాలని, వెచ్చదనాన్ని ఇచ్చే దుస్తులు ధరించి, చలి నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోండని తెలిపారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
GENERAL NEWS

# ఓట్ల చోరీని కప్పిపుచ్చడానికి సర్ ప్రక్రియ: రాహుల్ గాంధీ

**-మొదటిపేజీ తరువాయి:** ఎన్నికల దుర్వినియోగాన్ని సంస్థాగతీకరించడానికి అధికార బీజేపీ ఒక యంత్రాంగాన్ని సృష్టిస్తోందని, ప్రధాన సమస్య ఓటు చోరీని సర్ ద్వారా కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. అంబేద్కర్ చేత రాయబడిన భారత్ రాజ్యాంగంపై పీఎం మోడీ, అమిత్ షా, ఈసీ ఉమ్మడిగా దాడులు చేస్తున్నాయని రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.

# ఆంగోలాలో భారత రాష్ట్రపతికి ఘన స్వాగతం

**-మొదటిపేజీ తరువాయి:** విదేశీ పర్యటనలో భాగంగా రెండు రోజులు ఆంగోలాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య పలు అంశాలపై చర్చించనున్నారు. ఆ తర్వాత పలు రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకొన్నారు. రాష్ట్రపతి పర్యటనతో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధాల బలోపేతానికి కృషి చేయనున్నారు. ఆంగోలా పర్యటనతో తర్వాత భారత్ రాష్ట్రపతి నేరుగా బోట్స్వానా వెళ్లనున్నారు. నవంబర్ 11 నుంచి 13 వరకు రెండు రోజులు పర్యటించనున్నారు. వాణిజ్యం, పెట్టుబడి, సాంకేతికత, ఇంధనం, వ్యవసాయం, ఆరోగ్యం, ఔషధాలు, రక్షణ అంశాలపై ఇరుదేశాల నేతల మధ్య ద్వైపాక్షిక చర్చలు సాగనున్నాయి. అంతేకాకుండా బోట్స్వానా జాతీయ అసెంబ్లీని కూడా ఉద్దేశించి ప్రసంగిస్తారు. అదే విధంగా సాంస్కృతిక చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలను సందర్శిస్తారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారం

**-మొదటిపేజీ తరువాయి:** నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. బిహార్‌లో రెండో విడత ఎన్నికల ప్రచారం ముగిసింది. ఈనెల 11న 122 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇవాళ చివరిరోజు అగ్రనేతలు రంగంలోకి దిగారు. కూటమి తరుపున సభలు,రోడ్‌షోలు, సమావేశాల్లో ప్రధాని మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ముఖ్యనేతలు పాల్గొన్నారు. బిహార్ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆర్జేడీ వామపక్షాలతో కూడిన మహాగట్ బంధన్(మహా కూటమి)తరుపున రాహుల్‌గాంధీ ఎన్నికలు ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ కిషన్‌గంజ్, అమోర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో చుట్టేశారు. ఈనెల 6న మొదటి విడత పోలింగ్ ముగిసిన విషయం తెలిసిందే. మొత్తం 64శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల ఆధికారులు వెల్లడించారు. బీహార్ రెండో దశ ఎన్నికలతో పాటు మొత్తం 8 అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు నిర్వహించనున్నారు. జమ్ముకశ్మీర్ లోని బుద్గాం, నగరోటా, అంటా(రాజస్థాన్), ఘాట్‌శీల(జార?ండ్), జూబ్లీహీల్స్(తెలంగాణ), టార్న్ తరణ్(పంజాబ్), దంపా(మిజోరం), నువాపాడ(ఒడిసా) అసెంబ్లీ స్థానాలకు బైఎలక్షన్స్ జరగనున్నాయి.

## నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది

**-మొదటిపేజీ తరువాయి:** కాంగ్రెస్ ను గెలిపిస్తే మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామంటే నమ్మి మోసపోయామని నిరుద్యోగులు చెబుతున్నారని అన్నారు. నిరుద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్.. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ల ప్రక్రియ పూర్తి చేసి అవన్నీ తాము ఇచ్చిన ఉద్యోగాలుగా చెప్పుకుంటుందన్నారు. నిరుద్యోగుల సమస్యలతో పాటు జోనల్ వ్యవస్థ అంశాలపై పోరాడాలని కవితకు సూచించారు. రాష్ట్రంలో మళ్లీ అధికార మార్పిడి జరగాలని.. అప్పుడే నిరుద్యోగుల జీవితాల్లో మార్పు వస్తుందని ఆమె వ్యాఖ్యానించారు.

# జపాన్‌కు సునామీ హెచ్చరిక

**-మొదటిపేజీ తరువాయి:** జపాన్ ఉత్తర ప్రాంతాలను ఆదివారం శక్తివంతమైన భూకంపం కుదిపేసింది. జపాన్ వాతావరణ సంస్థ ప్రకారం ఆ తరువాత కూడా మరికొన్ని ప్రకంపనలు నమోదయ్యాయి. దీంతో సునామీ హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం 6.7 తీవ్రతతో ఉన్న ఈ భూకంపం జపాన్ ఇవాటే ప్రిఫెక్చర్ తీరానికి సమీపంగా, సముద్ర మట్టం నుండి సుమారు 10 కిలోమీటర్ల లోతులో సంభవించింది. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి నష్టంపై నివేదికలు లేవు. అలాగే, ఆ ప్రాంతంలోని రెండు అణు విద్యుత్ కేంద్రాల్లో ఎలాంటి అసాధారణతలు గమనించలేదని అధికారులు తెలిపారు. వాతావరణ సంస్థ ఉత్తర తీరప్రాంతాలకు గరిష్టంగా ఒక మీటరు ఎత్తు వరకు సునామీ వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. భూకంపం వచ్చిన గంట తర్వాత కూడా సునామీ హెచ్చరిక కొనసాగింది. ప్రజలను తీరప్రాంతాల నుండి దూరంగా ఉండాలని ప్రభుత్వ ప్రసార సంస్థ ఎన్‌హెచ్‌కే సూచించింది. సునామీ ప్రమాదం ఇంకా కొనసాగుతోందని, తీర ప్రాంతంలో మరిన్ని ప్రకంపనలు రావచ్చని హెచ్చరించింది. ఇవాటే ప్రిఫెక్చర్‌లోని ఓఫునాటో నగరంలో, ఓమినాటో పోర్ట్ వద్ద సుమారు 10 సెంటీమీటర్ల ఎత్తులో సునామీ అలలు నమోదయ్యాయని ఎన్‌హెచ్‌కే తెలిపింది. ఆ ప్రాంతంలో బుల్లెట్ రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయని సంస్థ పేర్కొంది. భూకంపాల కారణంగా కొంత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడిందని క్యోడో న్యూస్ తెలిపింది. జపాన్ పసిఫిక్ "రింగ్ ఆఫ్ ఫైర్" ప్రాంతంలో ఉంది. ఇది ప్రపంచంలో అత్యధిక భూకంపాలు సంభవించే ప్రాంతాలలో ఒకటి. ఇదే ప్రాంతంలో 2011 మార్చిలో భూకంపం సంభవించింది, సునామీ రావడంతో ఘోర ప్రాణనష్టానికి దారితీసింది.

# ఐటమ్ సాంగ్‌కి కేటీఆర్ ప్రచారానికి తేడా లేదు

**-మొదటిపేజీ తరువాయి:** ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. ఉస్మానియా ఆసుపత్రి కొత్తది కట్టలేదు.. కూలిపోతే పరిస్థితి వచ్చింది అన్నా.. పట్టించుకోలేదు.. ఏడాదిన్నరలో కమాండ్ కంట్రోల్ సెంటర్.. సెక్రటేరియట్.. కట్టుకున్నాడు.. కేటీఆర్ దశనే సక్కగా లేకుంటే.. దిశ ఎట్లా మారుస్తారు. సొంత చెల్లిని.. మాగంటి తల్లిని అవమాన పరిచిన ఆయన ఎలా మహిళలకు రక్షణగా ఉంటారు. సన్నబియ్యం రూ. 3 కోట్ల 10 లక్షలాది మందికి ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంచాం. 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతు భరోసా ఇచ్చాం. కేసీఆర్ ఇచ్చిన పథకాలు ఆపలేదు. వాటిని కొనసాగించాం. మూసి ప్రక్షాళన చేస్తా అంటే.. కిషన్ రెడ్డి అడ్డుకున్నారు. మూసి లో మునిగిపోతుంటే ఎందుకు వెళ్ళి అక్కడ పడుకోలేదు." అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన ప్రారంభమై రెండేళ్లైంది.. ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.. మీట్ ది ప్రెస్‌లో సీఎం పాల్గొని మాట్లాడారు.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ ఎంతో త్యాగం చేసింది.. కానీ.. రాష్ట్రం వచ్చాక ప్రజలు బీఆర్‌ఎస్ ను గెలిపించారన్నారు. 2004లో ఉచిత కరెంట్‌పై వైఎస్సార్ మొట్టమొదటి సంతకం చేశారని గుర్తు చేశారు.. రైతు రుణమాఫీ అమలు చేసి రైతులను ఆదుకుంది.. కరువు ప్రాంతానికి నీళ్లు ఇవ్వడానికి జలయజ్ఞం చేపట్టారన్నారు.. కానీ, గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరు మార్చి నిధులు కొల్లగొట్టిందని ఆరోపించారు.. గతంలో నీళ్ల కోసం మహిళలు రోడ్డెక్కిన పరిస్థితులు ఉండేవన్నారు.

# కోటి దీపోత్సవానికి రాష్ట్ర పండుగ హోదా

**-మొదటిపేజీ తరువాయి:** హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో భక్తి టీవీ ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది నుంచి 'రాష్ట్ర పండుగ'గా, అధికారిక ఉత్సవంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన తన అర్ధాంగితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కోటి దీపోత్సవాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇదే వేదికపై కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే జాతీయ గుర్తింపు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రకటనకు ప్రాధాన్యం సంతరించుకుంది. తన పుట్టిన రోజున, నాలుగు కోట్ల మంది ప్రజలకు వేదికగా నిలుస్తున్న ఇంతటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్జీపురం మఠం పీఠాధిపతి శ్రీవామనాశ్రమ స్వామి.. ముఖ్యమంత్రి దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ఎన్టీవీ అధినేత నరేంద్ర చౌదరి దంపతులు, పలువురు స్వామీజీలు, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# రెడ్‌జోన్‌లో ఢిల్లీ వాయు కాలుష్యం

**-మొదటిపేజీ తరువాయి:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుంది. శనివారం అనేక ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచిక 400 స్థాయిని దాటడంతో.. నగరం రెడ్‌జోన్ లోకి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. ఇక ఆదివారం కూడా అదే పరిస్థితి కొనసాగింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం.. ఇవాళ ఉదయం ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో ఓవరాల్ ఏక్యూఐ 361గా నమోదైంది. కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత ప్రమాదకరస్థాయిలో కొనసాగుతోంది. వజీర్‌పూర్‌లో ఏక్యూఐ లెవెల్స్ 424గా నమోదయ్యాయి. బవానాలో 424, వివేక్ విహార్‌లో 415, రోహిణి ప్రాంతంలో 435, నెహ్రూ నగర్‌లో 426, ఆర్‌కేపురంలో 422, ఐటీవో ప్రాంతంలో 420, నోయిడాలో 391, గ్రేటర్ నోయిడాలో 366, ఘజియాబాద్‌లో 387, గురుగ్రామ్‌లో 252గా గాలి నాణ్యత సూచిక నమోదైంది. గాలి కాలుష్యానికి తోడు ఢిల్లీని దట్టమైన పొగ కమ్మేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గాలి కాలుష్యం ప్రమాదకరస్థాయిలో ఉండటంతో రాజధాని రెడ్‌జోన్‌లోనే కొనసాగుతోంది.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడారు. సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం లాగాకాకుండా, దీనిని ఒక 'మూవ్‌మెంట్'గా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఇంట్లో ఉన్న మహిళలు, వృద్ధులు, గృహిణులు సైబర్ కేటుగాళ్లకు ప్రధానంగా లక్ష్యంగా మారుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళలు ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు ఫోన్లు చేసి భయపెట్టి మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అత్యంత మెలకువగా ఉండాల్సిన సమయం ఇదని తెలిపారు. యువకులు, రిటైర్డ్ వ్యక్తులు, ప్రముఖులు అందరూ కూడా ఈ అవేర్‌నెస్‌లో భాగం కావాలని మార్గనిర్దేశం చేశారు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి. సైబర్ అవేర్‌నెస్ గురించి ఒకరు పదిమందికి, పది మంది ఇరవై మందికి చెబితే ఇది పెద్ద మాస్ మూవ్‌మెంట్ అవుతుందని ఉద్ఘాటించారు. సైబర్ నేరగాళ్లకు అత్యంత అడ్డంకి ప్రజల అవగాహనేనని తెలిపారు. హైదరాబాద్‌లో సైబర్ అవేర్‌నెస్ ఉన్నప్పటికీ, ఇంకా బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సైబర్ బాధితులు తగ్గేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో 24 గంటలు 'సైబర్ పెట్రోలింగ్' ద్వారా పనిచేస్తోందని వివరించారు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి. మోసాల అవకాశాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. నేరస్థులు ఎప్పుడూ పోలీసుల కంటే ఒక అడుగు ముందుండేందుకు ప్రయత్నిస్తారని అన్నారు. అందుకే ప్రజల్లో సైబర్ అవేర్‌నెస్ అవగాహన మరింత అవసరమని వివరించారు. రూరల్ ఏరియాల్లో కూడా ఇలాంటి క్యాంపెయిన్ విస్తరిస్తామని తెలిపారు. హైదరాబాద్ సిటీలో ఇది ప్రారంభం మాత్రమేనని.. త్వరలోనే మొత్తం తెలంగాణలో సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ స్కాంలపై జాగ్రత్తగా ఉండాలి.. సీపీ సజ్జనార్ కీలక సూచనలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

సైబర్ కేటుగాళ్లకి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అమాయకులను సైబర్ మోసగాళ్లు మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్‌క్రైమ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం ఇవాళ(ఆదివారం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడారు. నేడు హైదరాబాద్ సిటీ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు సీపీ




సజ్జనార్. డిజిటల్ నేరాలు, సైబర్ ఫ్రాడ్‌లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ప్రతి రోజూ లక్షల్లో సైబర్ ఫ్రాడ్ జరుగుతోందని వివరించారు. పెట్టుబడులు పెట్టి చాలా యాప్‌లలో పలువురు మోసపోతున్నారని చెప్పుకొచ్చారు. డిజిటల్ అరెస్ట్‌పై కూడా తాము అవగాహన కల్పించామని తెలిపారు. డబ్బులు ఊరికేరావని.. ఆయా యాప్‌లలో పెట్టుబడులు పెట్టే ముందు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు సీపీ సజ్జనార్. ప్రజలు ప్రధానంగా డిజిటల్ నేరాలు, సైబర్ ఫ్రాడ్‌ల ద్వారా మోసపోతున్నారని తెలిపారు. మరికొంతమంది ఏపీకే ఫైల్స్ వల్ల కూడా నష్టపోతున్నారని తెలిపారు. ఏ ఫ్రాడ్ జరిగిన వెంటనే 1930 నెంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా రోజుకు కోటి రూపాయలు వరకు సైబర్ కేటుగాళ్లు దోచుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఏడాదికి రూ.400 కోట్ల వరకు రాష్ట్ర ప్రజల నుంచి సైబర్ కేటుగాళ్లు దోచుకుంటున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో వీధి కుక్కల దాడి.. పలువురికి గాయాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

జీడిమెట్ల, బాలానగర్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో వీధి కుక్కలు ప్రజలను తీవ్రంగా భయపెడుతున్నాయి. ఆదివారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో జీహెచ్‌ఎంసీ మహిళా కార్మికులు విధులు నిర్వర్తిస్తుండగా కుక్కల గుంపు దాడి చేసి పలువురిని గాయపరిచిన ఘటన సంచలనంగా మారింది. ఇవాళ ఒక్కరోజే ఈ ప్రాంతంలో దాదాపు 20 మందిపై వీధి కుక్కలు దాడి చేసినట్లు తెలుస్తోంది. బాధితులను సమీప ఆస్పత్రికి తరలించి యాంటీ రేబీస్ ఇంజెక్షన్లు వేశారు. ప్రజలు, ముఖ్యంగా పిల్లలు, మహిళలు ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు




వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు, అధికారులు సూచిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు వెంటనే స్పందించి కుక్కలని పట్టుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇటీవల తెలంగాణ రాష్ట్రంతో పాటు గ్రేటర్ హైదరాబాద్‌లో పలువురిపై వీధికుక్కలు దాడి చేసి గాయపరిచిన సంఘటనలు ఉన్నాయి. కుక్కలు ఎక్కడ దాడిచేస్తాయోనని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కుక్కలు గాయపరచడంతో పలువురు రేబీస్ వ్యాధితో ఆందోళనకు గురువుతున్నారు. కుక్కల గుంపులు ఉంటే ప్రజలు ఆ దారిలో వెళ్లడానికి కూడా జంకుతున్నారు. చిన్నారులు ఒంటరిగా ఉంటే కుక్కలు దాడి చేసి గాయపరుస్తున్నాయి. వీధి కుక్కలని కట్టడి చేయాలంటే ప్రజలకు తలకు మించిన భారం అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే కుక్కలని పట్టుకోవాలని కోరుతున్నారు.

# పదవ తరగతి స్నేహితుల అద్భుతమైన చేయూత

**-కష్టాల్లో ఉన్న మిత్రురాలికి అండగా నిలిచి కూతురికి స్థిర నిధి!లి**

వెల్గటూర్ నవంబర్ 09(తెలంగాణ పత్రిక)

మనవత్వానికి, స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా పదవ తరగతి స్నేహితుల బృందం నిలిచింది. ఇటీవల అనారోగ్యంతో తన భర్తను కోల్పోయి తీవ్ర కష్టాల్లో ఉన్న తమ పాత మిత్రురాలి కుటుంబానికి వారు అండగా నిలిచారు.వెల్గటూర్ మండలం కప్పారావుపేట్ గ్రామానికి చెందిన దమ్మ మమత ఇటీవల అనారోగ్యంతో తన భర్త రమేష్ ను కోల్పోగా,ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న



2005-06 ఎస్ఎస్ సి మిత్ర బృందం తమ శక్తి మేర ఆర్థిక సాయం అందించారు.దుఃఖంలో ఉన్న స్నేహితురాలికి ధైర్యం చెప్పడమే కాకుండా, వారు ఆమె కూతురు భవిష్యత్తు కోసం ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. స్నేహితులందరూ కలిసి విరాళాలు సేకరించి, ఆ మొత్తాన్ని ఆమె కూతురు పేరు మీద ?27,000 (ఇరవై ఏడు వేల రూపాయలు) ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఈ డబ్బు ఆమె చదువుకు, భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాజుల రవి,నక్క సురేష్, తరాల అశోక్, మూగల సంతోష్, వేముల పరమేష్, తరాల శిరీష పాల్గొన్నారు.

# 18న ఇందూరు యువత 14వ వార్షికోత్సవం

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, నవంబర్ 9, తెలంగాణ పత్రిక

ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 14వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 18వ తేదిన నిజామాబాద్ లోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో నిర్వహించడం జరుగుతుందని ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మద్దుకూరి సాయిబాబు వాల బాలకిషన్ వెల్లడించారు.. ఆ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఇందూరు యువత కార్యలయంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ 14 ఏళ్లుగా నిర్విరామైన సామాజిక





సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇందూరు యువత 15వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నదని ఆనందం వ్యక్తం చేశారు.. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మానవత్వపు గుండె నీడన-2025 పేరిట ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. సామాజిక సేవా కార్యక్రమాల వైపుగా ప్రతి ఒక్కరిని నడిపే దిశగా ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాలా బాలకిషన్, కార్యదర్శి రాచర్ల రాజేష్ శర్మ, డా.కాసర్ల నరేష్ రావ్, దర్శనం రాజు, చందా జగన్ మోహన్, సిర్పలింగం, రవి, తదితరులు పాల్గొన్నారు..

# తరుగు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలి

**-ఏఐకెఎంఎస్ బోధన్ జిల్లా నాయకులు జీ.నడిపి భూమయ్య డిమాండ్.**

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 9.

అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకెఎంఎస్ బోధన్ మండలం లోని శ్రీనివాస క్యాంప్ ప్రాంతంలో పంట చేలకు వెళ్ళి వరి ధాన్యాన్ని పండించిన రైతుల దగ్గర వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు తేమ శాతం 15 శాతం లోపు లేకుంటే క్వింటాల్ కీ 4 కిలోల తరుగు తీస్తున్నార నీ ఇట్టి సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారి డిమాండ్ చేశారు అతి భారీ వర్షాల ప్రభావం తో రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని వచ్చిన కాస్తా దిగుబడి లో కూడా రకరకాల పేరుతో రైమిల్లర్స్, ప్రభుత్వం రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని మండి పడ్డారు





వరి ఎకరానికి 50 బస్తాలు సగటున పండిస్తారని ప్రస్తుతం 20 బస్తాల లోపు దిగుబడి వచ్చిందనీ కనీసం పెట్టుబడి కూడా మిగలని పరిస్థి ఉంది వారు ఆవేదన వ్యక్తపరిచారువరి కోత కోసిన నుండి వాతావరణం అనుకూలించక రోజుల తరబడి ఎండ బెట్టి కూలీ ల ఖర్చు మరింత బారం పడింది అని అన్నారు. ప్రభుత్వం తడిసిన ధాన్యం ను, పచ్చి వడ్లను, కొంటున్నామని ప్రకటిస్తున్న క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు అని వారు అన్నారు. తరుగు లేకుండా కొనుగోలు చేయాలని అలాగే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో గేయంఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్ చిన్న పర్వయ్య, జిల్లా నాయకులు హీరోల పోశెట్టి, సూర్య విట్టల్ , నాయకులు గంగారం సాయిలు పోశెట్టి , పి డి ఎస్ యు గౌతమ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ మార్క్

**-గత నాలుగు రోజులుగా తనదైన శైలిలో ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ ప్రచారం**

**-పదేళ్ల బిఆర్ఎస్ పాలనను ఎండగడుతూ రెండు ఏళ్ల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమంపై ఇంటిట ప్రచారం**

డోర్నకల్ నవంబర్ 9 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తెలంగాణ డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రాంచందర్ నాయక్ విస్తృతంగా వినూత్నంగా ప్రచారం చేపడుతూ అందరి మన్ననలను పొందుతున్నాడు తెలంగాణ వాదానికి గుండెకాయ లాంటి జానపద గేయాలు డప్పు కళాకారుల నృత్యాల ద్వారా 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అరాచకాలను ప్రజలకు అర్థమయ్యేలా ప్రచారాన్ని నిర్వహించారు. కేవలం రెండు సంవత్సరాల రేవంత్ పాలనలో అందిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు



ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలన్న సంకల్పంతో అమలు చేస్తున్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కోసం ఉద్యోగల భర్తీ ప్రభుత్వ పాఠశాలలకు గురుకులాల అభివృద్ధి రైతులకు రైతు భరోసా ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాల పై ఇంటింట తిరుగుతూ ఓటర్లకు వివరించారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామపంచాయతీ నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎన్నో అరాచకాలు ,దోపిడీలు జరిగాయని ప్రజల అవసరాలను మరిచి అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు.జూబ్లీహిల్స్ పేరుకు గొప్పఊరు దిబ్బ అన్న చందంగా మారింది అని అన్నారు..గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ కి వేటు వేశారని ఎలాంటి అభివృద్ధి జరిగిందో చూశారని ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీ స్థానికుడు నవీన్ యాదవ్ గారికి చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధి అంటే ఏమిటో చూడాలని ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గూగులోత్ రవి నాయక్, మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యకులు జరుపుల విజయ్ నాయక్, ఎల్లంపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి వీరభద్రం, డోర్నకల్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్, మరిపెడ యువజన కాంగ్రెస్ కార్యదర్శి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి ఓటేస్తే జూబ్లిహిల్స్ పేరు సీతారంపురంగా మార్చేస్తారట

**-జూబ్లిహిల్స్ రిచ్ నేమ్ గా స్థిరపడిపోయింది: బండి సంజయ్..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 09:

బీజేపీకి ఓటేస్తే ప్రజలకు ఏం వస్తుందంటే మిగతా బీజేపీ నేతలు చాలా చెబుతారు. కేంద్రం నిధులతో విద్యాలయాలు, వైద్యాలయాలు తెస్తామంటారు.లోకల్ లీడర్లు నిజమైన ఆలయాల గురించి మాట్లాడతారు. బండి సంజయ్ కి మాత్రం అవన్నీ ఔటాఫ్ సిలబస్.ఆలయాల గురించి మాట్లాడినా అదొక్కటే ఆయన అజెండా కాదు. ఇంకా చాలా ఉంటాయి.వాటన్నింటినీ జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ప్రజల ముందు ఉంచుతున్నారు.ముస్లిం టోపీ గురించి హిందువుల ఐక్యత గురించి చాలా చెప్పిన ఆయన తాజాగా మరో బంపరాఫర్ ఇచ్చారు. అదేమిటంటే జూబ్లిహిల్స్ పేరు సీతారంపురంగా



మార్చేస్తారట.జూబ్లిహిల్స్ లో బీజేపీకి ఓటేసి గెలిపించాలి కానీ జూబ్లిహిల్స్ అనే పేరే లేకుండా చేస్తామని హామీ ఇస్తున్నారు.బండి సంజయ్ ఆఫర్ విని అందరూ ముక్కును వేలేసుకోవాల్సి వచ్చింది. బీజేపీ ఓ పాలసీ పెట్టుకుంది.ఆ పాలసీ ప్రకారం ముస్లింల పేర్లతో ఉన్న పట్టణాల పేర్లను మారుస్తుంది.అయితే ఈ పాలసీ యూపీలో మాత్రమే అమలు చేస్తున్నారు. ఇంకెక్కడా అమలు చేయడం లేదు. కరీంనగర్ పేరును, హైదరాబాద్ పేరును మార్చేస్తామని అప్పుడప్పుడూ చెబుతూంటారు.ఎందుకంటే ఆ రెండు పేర్లలో ముస్లిం పేర్లున్నాయట.కానీ జూబ్లిహిల్స్ పేరు మారుస్తామని బండి సంజయ్ అంటున్నారు.జూబ్లిహిల్స్ అనేది ముస్లిం పేరు కాదు.మరి మార్చాలని ఆయన ఎందుకనుకుంటున్నారో అర్థం కాని విషయం. జూబ్లిహిల్స్ రిచ్ నేమ్ గా స్థిరపడిపోయింది. ఆ ఏరియాకు ఆ పేరు ఉండటం ఎవరికీ అభ్యంతరం లేదు. సీతారాంపురం అని మార్చే ప్రకటన ప్లస్ అవుతుందని బండి సంజయ్ ఎందుకనుకున్నారో కానీ ఆ ప్రకటన రివర్స్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి...

## కార్తీకమాసం వనభోజన కార్యక్రమం గురించి సదశివాఫెట్ నుండి తక్కెడపల్లి వరకు పాదయాత్రకు తరలివెళ్లిన రైకోడ్ మండల్ వీరశైవ లింగాయత్ సమాజ్



((తెలంగాణ దిన పత్రిక రైకోడు మండల్:నవంబర్ 9))

కార్తీక మాసం పురస్కరించుకొని వనభోజన కార్యక్రమం గురించి రైకోడ్ మండల్ వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు సంగమేశ్వర్ పటేల్ ఆధ్వర్యంలో రైకోడ్ నుండి వనభోజ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి వీరశైవ బంధువులందరూ ఈ కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమం సదాశివపేట నుండి తక్కెడపల్లి వరకు పాదయాత్రగా వనభోజనంకు వెళ్లడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో వివిధ గ్రామాల లింగాయత్ సమాజ్ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు. మరియు రైకోడు మండల్ లింగాయత్ సమాజ్ ఉపాధ్యక్షుడు రోడ్డ. శ్రీనివాస్ పటేల్. రైకోడ్ మండల్ యూత్ అధ్యక్షులు మెట్ల కుంట సంగమేష్ పటేల్, హనుమత్ రావు పటేల్. మిగతా కార్యవర్గం ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రగుడు ఎల్లమ్మ మూలమలుపు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 09, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా రగుడు సమీపంలో ద్విచక్ర వాహన అదుపుతప్పి ఒకరు అక్కడికక్కడే మృతి.. ఒకరు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలింపు అతివేగంతో వాహనంపై వస్తున్న ఇద్దరిలో ఒకరు మృతి ఒకరికి గాయాలు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సింది..



## నిట్ వరంగల్లో ఉచిత GATE శిక్షణకు దరఖాస్తులు.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నంబర్ 9





వరంగల్ నిట్లో ఉచిత GATE కోచింగ్ నిర్వహిస్తున్నట్లు నిట్ డైరెక్టర్ ప్రొ.బిద్యాధర్ సుబుధి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులు శిక్షణలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కోచింగ్ అన్ని ఇంజినీరింగ్ విభాగాలను కవర్ చేస్తూ 17 నవంబర్ 2025 నుంచి 9 జనవరి 2026 వరకు 8 వారాల పాటు కొనసాగుతుందన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న ఇంజినీరింగ్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి సర్వం సిద్ధం

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నంబర్ 9



హన్మకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ రేపటి నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ర్యాలీ సజావుగా జరిగేందుకు హన్మకొండ ఏసీపీ నర్సింహ రావు, ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా రిక్రూట్మెంట్ జరిగే ప్రదేశాలను పోలీసులు తమ అధీనంలోకి తీసుకోవడం పాటు.. పరిసరాలపై నిఘా పెట్టారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన కేయూసీ ఇన్స్పెక్టర్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నంబర్ 9



ప్రజలకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరిస్తే సహించేది లేదని కేయూసీ ఇన్స్పెక్టర్ రవి కుమార్ రౌడీషీటర్లను హెచ్చరించారు. నేరాల నియంత్రణలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, భూ తగాదాల్లో తలదూర్చినా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.

## శివాయిగూడెం సర్పంచ్ చెరుకూరి ప్రదీప్ నుండి ఆర్థిక సహాయం

(తెలంగాణ పత్రిక నవంబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీకి చెందిన శివరాత్రి రవీంద్ర మరియు శివరాత్రి రమ్య బాబు జన్మనుంచి తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శివాయిగూడెం గ్రామ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, వారి కుటుంబానికి 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన ఈ సందర్భంలో బాబు త్వరగా ఆరోగ్యవంతం కావాలని, కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.



# కళారంగంలో వాణికేతన్ ఉపాధ్యాయునికి జిల్లా అధ్యక్ష పదవి

ఇల్లంతకుంట, నవంబర్ 9 తెలంగాణ పత్రిక



కళా, సాంస్కృతిక రంగాల్లో విశేష సేవలందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఐఎస్ఓ సర్టిఫైడ్ సంస్థ శ్రీశ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా వాణికేతన్ పాఠశాల ఉపాధ్యాయుడు తునికి తిరుపతిని నియమించింది.ఈ సందర్భంగా కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ నియామక పత్రాన్ని తిరుపతికి అందజేశారు. కళాపట్ల మక్కువతో పేదరికాన్ని లెక్కచేయకుండా సాహిత్య, నాటకరంగాల్లో నిరంతర కృషి చేస్తున్న తిరుపతి తెలుగు రాష్ట్రాల పలు వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి ప్రజల మనసులు గెలుచుకున్నారు.తన ప్రతిభను గుర్తించి సంస్థ ఈ నియామకాన్ని ప్రకటించడం పట్ల తిరుపతి ఆనందం వ్యక్తం చేశారు. కళాపట్ల ఉన్న అభిరుచితో ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ నా ప్రస్థానాన్ని కొనసాగించాను. నన్ను ప్రోత్సహించిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ముఖ్యంగా మా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి , ప్రిన్సిపాల్ శ్రీనిధి మేడమ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు, అని ఆయన తెలిపారు.

# యాకూబ్ పాషాకు సహాయం చేసిన ఆడమ్స్ ఇంజినీరింగ్ కాలేజ్ 2009-2013 బ్యాచ్

(తెలంగాణ పత్రిక నవంబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





మనుగూరు నివాసి, ఆడమ్స్ ఇంజినీరింగ్ కాలేజ్ బి.టెక్ 2009-2013 బ్యాచ్‌కు చెందిన యాకూబ్ పాషా ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాషాకు సాయం చేయాలనే సంకల్పంతో సహ విద్యార్థులు ముందుకు వచ్చారు. బ్యాచ్ సమన్వయకర్త సాగర్ నేతృత్వంలో విద్యార్థులు కలసి రూ. 30,000 సేకరించి యాకూబ్ పాషాకు అందజేశారు. పాషా త్వరగా కోలుకోవాలని అందరూ హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాలోత్ నరేష్ సహకారం ప్రత్యేకంగా నిలిచింది.

# భార్యను బ్యాట్‌తో హత్య చేసిన భర్త

-అమీన్‌పూర్‌లో దారుణం - అనుమానమే ప్రాణాలు తీసింది

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 9 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పట్టణంలో ఆదివారం ఉదయం భయానక సంఘటన చోటుచేసుకుంది. కేఎస్ఆర్ కాలనీకి చెందిన భార్యాభర్తలు కృష్ణవేణి, వెంకట బ్రహ్మం (బ్రహ్మయ్య) మధ్య దాంపత్య కలహాలు చెలరేగి దారుణానికి దారి తీశాయి. భార్య కృష్ణవేణి కోహీర్ డీసీసీబీ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తుంది. ఆమెకు ఇల్లీగల్ ఎఫైర్ ఉందని అనుమానంతో భర్త వెంకట బ్రహ్మం ఈ రోజు ఉదయం బ్యాట్‌తో తలకు దెబ్బలు కొట్టి హత్య చేసినట్లు సమాచారం. సంఘటనా స్థలానికి చేరుకున్న అమీన్‌పూర్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిసింది. అనుమానం హత్యకు దారితీసిన ఈ ఘటన పట్టణంలో తీవ్ర కలకలం రేపింది.

# సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలి : అల్లూరి రామరాజు



కూకట్‌పల్లి నవంబర్ 9 (తెలంగాణ పత్రిక)

సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు అన్నారు. ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లో కొలువైఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవాలయం 15వ వార్షికోత్సవ వేడుకలకు అరుణ్ గురుస్వామి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఎం.రవికుమార్ యాదవ్ తో కలిసి ఆదివారం రామరాజు పాల్గొని స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి రామరాజు మాట్లాడుతూ, యాంత్రిక జీవనంలో నగరవాసులు ఆధ్యాత్మికత, దైవారాదనతో మానసిక ప్రశాంతతను పొందవచ్చునన్నారు. సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారం పరిసమాప్తం..

-భారీ ర్యాలీలు, రోడ్ షోలకు ప్రధాన పార్టీలు
-17 రోజులుగా హోరెత్తిన క్యాంపెయిన్..
-ఇంటింటికీ వెళ్లిన కాంగ్రెస్ లీడర్లు,కేడర్
-స్వయంగా ప్రచారంలోకి దిగిన సీఎం రేవంత్
-సిట్టింగ్ సీటును కాపాడుకునే పనిలో బీఆర్ఎస్
-స్టార్ క్యాంపెయినర్ లిస్టులో కేసీఆర్ పేరు ఉన్నా ప్రచారానికి రాలే
-త్రిముఖ పోరులో ఓట్లు చీలి తమకు కలిసి వస్తుందంటున్న బీజేపీ
-మంగళవారం పోలింగ్ ..ఫలితాన్ని నిర్దేశించనున్న బీసీ,మైనారిటీల ఓట్లు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 09:






జూబ్లీహిల్స్‌హీటెక్కింది.17 రోజులుగాహోరాహోరీగా సాగుతున్న బైపోల్ ప్రచారం ఆదివారం సాయంత్రంతో ముగిసింది..గెలుపే లక్ష్యంగాబరిలోకి దిగిన ప్రధాన పార్టీలుకాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ చివరిరోజు భారీ ర్యాలీలు,రోడ్ షోలకు ప్లాన్ చేసుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైంది. గత నెల 13న నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 11న పోలింగ్ జరుగనుండగా 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.3.92 లక్షల మంది ఓటర్లున్న ఈ హై-ప్రొఫైల్ నియోజకవర్గంలో గెలుపు ప్రతిష్టాత్మకంగా మారడంతో అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు ప్రచార గడువు ముగియనుండటం తో చివరి అస్త్రంగా పోల్ మేనేజ్‌మెంట్ పై నాయకులు ఫోకస్ పెట్టారు.

**స్కీమ్లతో జనంలోకి కాంగ్రెస్**

జూబ్లీహిల్స్ సెగ్మెంట్లో ఇప్పటికే ఇంటింటి ప్రచారం పూర్తిచేసిన కాంగ్రెస్ చివరిరోజైన ఆదివారం కూడా ప్రతి గడపకూ వెళ్లాలని నిర్ణయించింది. ఇందుకోసం మంత్రుల ఆధ్వర్యంలో నేతలు,కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి.. రెండేండ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి ఓట్లు అభ్యర్థించనున్నారు.దీంతోపాటు నియోజకవర్గం చుట్టివచ్చేలా భారీ బైక్ ర్యాలీకి ప్లాన్చేశారు. ఈ ఉప ఎన్నికలో గెలవడం ద్వారా ప్రతిపక్షాల విమర్శలకు చెక్పెట్టడంతో పాటు కాంగ్రెస్చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా చేపట్టిన భారీ ప్రాజెక్టులను నిరభ్యంతరంగా ముందుకు తీసుకెళ్లవచ్చనే ఆలోచనలో అధికారపార్టీ ఉంది.సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారంలోకి దిగి,వరుసగా రోడ్ షోలు, కార్నర్ మీటింగ్స్లో పాల్గొన్నారు. మంత్రులు కూడా ప్రచారంలో భాగస్వాములయ్యారు.వారిలో 13 మందికి నియోజకవర్గంలోని ఒక్కో డివిజన్ బాధ్యతలు అప్పగించగా ప్రభుత్వ సంక్షేమ పథకాలైన మహాలక్ష్మి,గృహలక్ష్మి వంటి ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ల గలిగారు.కాంగ్రెస్ ప్రధానంగా మహిళలు, మైనారిటీలు,బీసీలు,యువత ఓట్లపై ఆశలు పెట్టుకుంది. బీసీ నాయకుడైన నవీన్ యాదవ్‌ను గెలిపించుకోవడం ద్వారా బీసీ సాధికారతపై తమకున్న చిత్తశుద్ధిని చాటుకోవాలని అధికారపార్టీ భావిస్తున్నది.

**సిట్టింగ్ సీటును కాపాడుకునే పనిలో బీఆర్ఎస్**

ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ తన సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నది. ఇక్కడ మళ్లీ విజయం సాధించడం ద్వారా అర్బన్ ఏరియాలో తన పట్టును నిరూపించుకోవాలనే భావిస్తున్నది.ఎన్నికల్లో వరుస పరాజయాల కారణంగా నిరాశలో కూరుకుపోయిన కేడర్లో జోష్ నింపేందుకు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రత్యామ్నాయం తామేనని చాటిచెప్పేందుకు జూబ్లీహిల్స్లో ఎలాగైనా గెలిచితీరాలని బీఆర్ఎస్ అగ్రనేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీశ్రావు ప్రచార బాధ్యతలను భుజన వేసుకొని, తమ అభ్యర్థి మాగంటి సునీత తరఫున విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తూ వచ్చారు. వీరికి సహాయంగా తలసాని శ్రీనివాస్ యాదవ్, టి. పద్మారావు గౌడ్,మహమూద్ అలీ వంటి సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొన్నారు.ఆరు గ్యారెంటీలను అమలుచేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందంటూ ప్రజలకు 'బాకీ కార్డులు' పంచుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ స్టార్ క్యాంపెయినర్ జాబితాలో ఉన్నప్పటికీ.. ఆయన ప్రచారానికి దూరంగా ఉన్నారు. ఇది శ్రేణులను నిరాశపరిచింది. కాగా, చివరి రోజైన ఆదివారం బీఆర్ఎస్నేతలు బైక్ ర్యాలీకి ప్లాన్ చేశారు.

**తమకు కలిసి వస్తుందంటున్న బీజేపీ..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలవడం ద్వారా తానే కాంగ్రెస్కు ప్రత్యామ్నాయమని చాటుకునేందుకు బీజేపీ కూడా సర్వశక్తులు ఒడ్డుతున్నది. హైదరాబాద్ నగరంపై పట్టు నిలుపుకోవడం ద్వారా రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలిచి కార్పొరేషన్పై జెండా ఎగరేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రారంభంలో పెద్దగా పట్టించుకోకపోయినా.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగడంతో సీన్ మారింది. ప్రచార బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ఆయన.. విజయం తమదే అంటూ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు. పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తరఫున ఇంటింటి ప్రచారం కూడా నిర్వహించారు. కిషన్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ వంటి పార్టీ ముఖ్య నేతలు, అలాగే ఆంధ్రప్రదేశ్ యూనిట్ చీఫ్ పి.వి.ఎన్.మాధవ్ వంటి నేతల ప్రచారానికి, రోడ్షోలకు జనాల నుంచి మంచి స్పందన వచ్చింది. మోదీ చరిష్మా, జాతీయవాదం తమకు కలిసి వస్తాయని బీజేపీ భావిస్తున్నది. త్రిముఖ పోరు కారణంగా ఓట్లు చీలిపోతాయని, ఇది తమకు అనుకూలంగా మారుతుందని అంచనా వేస్తున్నది.

**పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి..**

ప్రచారం ముగింపు దశకు చేరుకోవడంతో రెండు రోజులుగా ప్రధాన పార్టీలన్నీ బహిరంగ సభలు, రోడ్‌షోల కంటే పోల్ మేనేజ్‌మెంట్ వ్యూహాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఒక్కో పోలింగ్ బూత్‌కు ఇద్దరు చొప్పున కీలక కార్యకర్తలను నియమించడం, ఓటర్ స్లిప్పులు సకాలంలో పంపిణీ అయ్యేలా చూడటం, చివరి నిమిషంలో ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించడం వంటి అంశాలపైనే నేతలు దృష్టి సారించారు. సీఎం రేవంత్రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ నేతలు బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, ఓటింగ్‌ను పెంచడానికి అవసరమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసుకున్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కూడా బూత్ స్థాయి నుంచి పోల్మేనేజ్మెంట్కు ఏర్పాట్లు చేస్తున్నారు.

**కుల సమీకరణాలు..మైనారిటీ ఓట్లే కీలకం.!**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కుల సమీకరణాలు.. ముఖ్యంగా బీసీ, మైనారిటీ వర్గాల ఓట్లు ఎన్నికల ఫలితాలపై అధిక ప్రభావం చూపనున్నాయి. కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థిని నిలబెట్టడం ద్వారా ఆ వర్గం ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేసింది. బీఆర్ఎస్ తరఫున ఓసీ అభ్యర్థి బరిలో ఉండడంతో బీసీ వర్గం ఓటర్లను ఆకట్టుకునేందుకు తలసాని శ్రీనివాస్ యాదవ్ వంటి నేతలను బీఆర్ఎస్ రంగంలోకి దించింది. ఇక బీజేపీ నుంచి రెడ్డి సామాజికవర్గానికి చెందిన అభ్యర్థికి టికెట్కేటాయించడంతో ఈటల రాజేందర్ లాంటి లీడర్లతో ప్రచారం చేయించడం ద్వారా బీసీ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం బీజేపీ చేసింది. నియోజకవర్గంలో మూడోవంతు ఉన్న మైనారిటీ ఓట్లపైనే అందరి దృష్టి నెలకొన్నది. మైనారిటీల సమస్యలపై, వారి హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ తమదేనని మొదటి నుంచీ చెప్తున్న కాంగ్రెస్ కు ఎంఐఎం కూడా మద్దతు ఇవ్వడంతో ఈ ఓట్లన్నీ గంపగుత్తగా తమ అభ్యర్థికే పడ్తాయని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. దీనికి తోడు మైనారిటీ వర్గానికి చెందిన అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వడం, ఏకంగా ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ కూడా ప్రచారం నిర్వహిస్తుండడం తమకు కలిసివస్తుందని భావిస్తున్నారు. అటు బీఆర్ఎస్ తరఫున మాజీ హోం మంత్రి మహమూద్ అలీ రంగంలోకి దిగారు..

# భారతీయ రాజపుతాన సేవ సంఘటన్ మెదక్ కమిటీకి కొత్త బాధ్యులు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 9 తెలంగాణ పత్రిక:



పటాన్‌చెరులోని రాజన్ సింగ్ నివాసంలో భారతీయ రాజపుతాన సేవ సంఘటన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా ప్రెసిడెంట్ అనిల్ కుమార్ సింగ్, సెంట్రల్ కమిటీ మెంబర్ రాజన్ సింగ్, విశ్వజిత్ సింగ్ మరియు ముఖ్య అతిథి గుడం మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతీయ రాజపుతాన సేవ సంఘటన్ మెదక్ కమిటీకి కొత్త బాధ్యులను ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా సంజయ్ కుమార్ సింగ్, వైస్ ప్రెసిడెంట్‌గా నర్సింగ్ (ఆర్మీ రిటైర్డ్) అశ్విని కుమార్ సింగ్, సెక్రటరీగా ధర్మేందర్ సింగ్, జనరల్ సెక్రటరీగా నీరజ్ కుమార్ సింగ్, ట్రెజరర్‌గా యశ్వంత్ సింగ్, జాయింట్ సెక్రటరీగా సంజీవ్ కుమార్ పటేల్‌ను ఎంపిక చేశారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ప్రిన్స్ కుమార్ సింగ్, సంతోష్ కుమార్ సింగ్, వినోద్ కుమార్ సింగ్, మైపాల్ సింగ్, గణేష్ సింగ్, కె.ఎన్. సింగ్, అనిల్ సింగ్, కుమార్ సింగ్‌లను నియమించారు. ఎన్నుకోబడిన వారిని అనిల్ కుమార్ సింగ్ మరియు గుడం మధుసూదన్ రెడ్డి సన్మానించి మెమెంటోలు అందజేసి వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘటన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో మహిళా సంఘాలు మరింత బలపడాలి

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
-డీఆర్డీఏ ఎస్బీఐ ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,డీఆర్డీఓ రాంరెడ్డి

నర్సంపేట/నెక్కొండ నవంబర్ 9 తెలంగాణ పత్రిక :





గ్రామాల్లో మహిళ సంఘాలు మరింత బలోపేతం కావాలని దొంతి మాధవరెడ్డి అన్నారు.నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో మహిళలకు జూట్ బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమం డీఆర్డీఏ ఎస్బీఐ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించారు ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని,అదే విధంగా మహిళా సంఘాల సభ్యుల సభ్యులు ప్రభుత్వ సహకారంతో కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలి అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన పాలు,పెరుగు, కూరగాయలు పెంపకం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని,నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా గ్రామాల్లోనే మార్కెట్ లభిస్తుందని అన్నారు. అదే విధంగా గ్రామంలోని14 మహిళా సంఘాలకు 2 కోట్ల70 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను సంఘాల సభ్యులకు అందించారు. కార్యక్రమంలో అడిషనల్ పీడీ రేణుకాదేవి, నర్సంపేట, నెక్కొండ మార్కెట్ ఛైర్మెన్లు పాలయి శ్రీనివాస్, హరీష్ రెడ్డి,పీసీసీ మెంబెర్ రంజిత్ రెడ్డి,పెండెం రామానంద్,తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల ఆక్రందన: 'మా జీవనం మాకువ్వండి

**- జన్నారం ఎఫ్‌డీఓ కార్యాలయం ముందు మంటలెక్కిన యాదవుల ఆందోళన**
**-మా గొర్రెలకు మేత దొరకదా?' - యాదవుల గుండెల నిండా బాధ**

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 9:

తమ చేతుల్లో కర్రలు, గుండెల్లో నిండిన ఆవేదనతో... ఆదివారం మధ్యాహ్నం జన్నారం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీస్ (ఎఫ్‌డీఓ) ఆవరణ యుద్ధరంగమైంది. అడవిపై ఆధారపడి జీవనం సాగించే యాదవులు, తమకు అడవిలో చోటు దక్కడం లేదంటూ అగ్నిగుండంలా మండే నిరసనను చేపట్టారు. ఇది కేవలం అనుమతుల కోసం ఆందోళన కాదుబీ తరతరాల నుంచి వస్తున్న జీవన హక్కుపై సాగిన పోరాటం. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన యాదవులంతా ఎఫ్‌డీఓ కార్యాలయం ముందు నిలబడి, గట్టిగా నినాదాలు చేశారు. వారి ప్రధాన ఆవేదన ఒక్కటే: అటవీ శాఖ అధికారులు తమ




గొర్రెలు, మేకలను అడవిలోకి అనుమతించడం లేదు. "మా పూర్వీకుల నుంచి ఇదే మా జీవనాధారం. మా పశువులకు అడవి తల్లి పెట్టిన మేత తప్ప మరో దిక్కు లేదు. అడవిలో మేపకపోతే, ఈ జీవాలను పోషించడం ఎలా?" అంటూ ఒక వృద్ధుడు కన్నీటి పర్యంతమయ్యారు. అధికార గర్జన వెనుక చిత్రహింసల కథ యాదవులు కేవలం అనుమతి నిరాకరణపైనే కాక, అటవీ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు యాదవులు మాట్లాడుతూ... "మేము అడవి అంచుల్లో కనిపిస్తే చాలు, అధికారులు మమ్మల్ని బూతులు తిడుతున్నారు. కొందరిని శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారు. గొర్రెల కాపరులుగా మేమంటే వారికి చిన్నచూపా? మనుషుల్లా మమ్మల్ని చూడటం లేదా?" అని ప్రశ్నించారు. అడవిలో జంతువుల కంటే తమకే రక్షణ లేకుండా పోయిందని వారు వాపోయారు. పరిష్కారం కోసం ఎదురుచూపు ?యాదవుల ఆందోళనతో ఎఫ్‌డీఓ కార్యాలయం వద్ద గందరగోళం నెలకొంది. తమ జీవనోపాధిని కాపాడుకోవడానికి, అడవిపై తమకున్న హక్కును పునరుద్ధరించడానికి వారు నిలబడ్డారు. ఈ ఆందోళన అటవీ సంరక్షణ, స్థానిక ప్రజల జీవన హక్కుల మధ్య ఉన్న సందిగ్ధతను మరోసారి హైలైట్ చేసింది. తమ గొర్రెలు, మేకల ఆకలిని తీర్చడానికి అడవిలోకి అనుమతిని ఇచ్చి, తమపై అటవీ అధికారులు ప్రదర్శిస్తున్న దౌర్జన్యాన్ని అరికట్టాలని యాదవులు ఉన్నతాధికారులను ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ పోరాటం ఆగదని యాదవులు గంభీరంగా ప్రకటించారు.

# జేఎన్టీయూ నాచుపల్లిలో ర్యాగింగ్ కలకలం

**-ఇద్దరు బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు 'పెళ్లి' చేసిన సీనియర్లు**
**-వీడియోలు సోషల్ మీడియాలో వైరల్**

కొడిమ్యాల నవంబర్ 09. తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లిగ్రామ శివారులోని కొండగట్టు జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ ఘటన కలకలం రేపుతోంది. సీనియర్లు ఇద్దరు బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు 'పెళ్లి' జరిపి,ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో సంచలనంగా మారింది. ఈ ఘటన నాలుగు రోజుల క్రితం జరిగినప్పటికీ, తాజాగా వీడియోలు వైరల్ కావడంతో కాలేజీ వాతావరణం ఉద్రిక్తంగా మారింది.సీనియర్లు ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో వివాహ తంతు నిర్వహించగా,అక్కడే ఉన్న మరికొందరు విద్యార్థులు మొబైల్ ఫోన్లలో వీడియోలు తీశారు.ఈ ఘటనతో



క్యాంపస్‌లో ర్యాగింగ్ పరిస్థితులు,కాలేజీ యాంటీ ర్యాగింగ్ కమిటీ పనితీరు పై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పర్యవేక్షణ లోపమే ఈ ఘటనకు కారణమని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు."సరదాగా చేసిన పని మాత్రమే" – సీనియర్లు.ఈ ఘటనపై స్పందించిన కొంతమంది సీనియర్లు, "ఇది ర్యాగింగ్ కాదు, సరదాగా చేసిన ఇంటరాక్షన్ మాత్రమే.ఎవరినీ వేధించలేదు" అని స్పష్టం చేశారు.అయితే,ఇలాంటి చర్యలు వీడియోలు తీసి వైరల్ చేయడం తగదని



పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు. "ఫిర్యాదు రాలేదు, వస్తే చర్యలు" –ప్రిన్సిపాల్ ఈ ఘటనపై కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఫిర్యాదు రాలేదు. ఫిర్యాదు వస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.ఇకపోతే, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇప్పలకుంట కట్ట చెత్త,వ్యర్థాలకు నిలయంగా మారింది

**-దుర్గంధంతో నివాస గృహాలకు చేటు**
**-వ్యాధుల బారిన పడుతున్న కట్ట పరిసర ప్రాంత వాసులు స్పందించని అధికారులు**

ఆత్మకూర్ నవంబర్ 09, (తెలంగాణ పత్రిక):

ఇప్పలకుంట చెరువులో మంచినీటి సౌకర్యం రిజర్వాయర్ గా మార్చి సంవత్సరాలు గడుస్తుంది. అందులోని నీరు బావుల్లోకి ఊటవెళ్ళగా ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటి సరఫరా చేసి మంచినీటి కుళాయిలకు వదులుతున్నారు. కాగా విషయానికొస్తే కట్ట మీద దుర్గంధ భరితమైన వ్యర్థాలను వ్యాపారస్తులు వదిలి వెళ్లడంతో పరిసర ప్రాంతంలోని నివాసం ఉండేవారు దుర్గందానికి భరించలేకపోతున్నామని వాపోతున్నారు.

**కట్ట పరిసర ప్రాంత వాసి గుర్రం కృష్ణమూర్తి చెప్పిన మాటల్లో:** ఇప్పలకుంట కట్టకు గత కొన్ని రోజుల





నుండి అర్ధరాత్రి వేళ గ్రామంలోని వ్యాపారస్తులు ఇతరులు చెత్త,వ్యర్థాలను వేసి వెళ్లడం వల్ల మేము దుర్గంధంతో వాసన భరించలేక రోగాల బారిన పడుతున్నామని గుర్ర కృష్ణమూర్తి తెలిపారు. గతంలో కూడా అన్ని పత్రికల్లో పై విషయాన్ని ప్రచురించాయని అయినా ఏ అధికారి స్పందించలేదని, గ్రామ పంచాయతీకి అన్ని పనులు



కడుతున్నమని ఎందుకు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి పరిశుభ్రత గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మా కాలనీవాసులంత అనేక పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యిప్పలకుంట కట్ట పై ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించి ఇకముందు ఎలాంటి వ్యర్థాలు వేయకుండా చూడాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ, మండల అధికారులకు ఉందని గుర్రం కృష్ణమూర్తి పేర్కొన్నారు.

# క్యాన్సర్‌పై పోరాడుదాం - భాష్యం బ్లూమ్స్ ఆధ్వర్యంలో 5కె రన్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 9 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు జిహెచ్ఎంసి పరిధిలోని భాష్యం బ్లూమ్స్ ఆధ్వర్యంలో ఆదివారం "క్యాన్సర్‌పై పోరాడుదాం" అనే నినాదంతో 5కె రన్‌ను ఘనంగా నిర్వహించారు. క్యాన్సర్ బాధితుల సహాయార్థం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ు యోగ, వ్యాయామం వంటి ఆరోగ్యపరమైన అలవాట్లతో క్యాన్సర్ వంటి వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో చిన్నారుల నుండి పెద్దవారి వరకు క్యాన్సర్‌తో బాధపడుతున్న వారు పెరుగుతున్న



నేపథ్యంలో సమయానుకూలమైన చికిత్సతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం అవసరమని సూచించారు. భాష్యం బ్లూమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ 5కె రన్ కార్యక్రమం



విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే కాకుండా, క్యాన్సర్ బాధితులకు మానసిక బలం కల్పించే దిశగా సాగింది.

## వైభవంగా బీరంగూడలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో అన్నపూజా మహోత్సవం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 9 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం బీరంగూడ గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామివారికి అన్నపూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్ గారి పర్యవేక్షణలో, దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో భక్తిపూర్వకంగా పూజా కార్యక్రమాలు సాగాయి. ఈ సందర్భంగా దేవాలయం పరిసరాలు భక్తుల నినాదాలతో మార్మోగాయి. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు.



## జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్‌ను గెలిపించాలి

**-షబ్బీర్ అలీ**



కామారెడ్డి, నవంబర్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ఎర్రగడ్డ లోని జానప్రియ గ్రౌండ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందని ప్రజలు ఎవరు ఏం చేస్తున్నారు అన్ని గమనిస్తున్నారని ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని ఆయన అన్నారు నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లను ఆయన కోరారు , మంత్రులు దామోదర్ రాజానర్సింహా , జూపల్లి కృష్ణ రావు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ విందులో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి



కామారెడ్డి ,నవంబర్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట మండలం జనగామకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త తిమ్మయ్య గారి రజిని-సుభాష్ రెడ్డిల ఏకైక కుమారుడు నిహాంత్-హర్షిత ల వివాహ విందులో ఆదివారం దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ పాల్గొన్నారు. బీబీపేట మండలం జనగామలో నిర్వహించిన విందు కార్యక్రమంలో నూతన వధూవరులకు పూలబొకె అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీతారాం మధు, నేతుల సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్ పిన్నం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-నాణ్యతపై రైతులు దృష్టి సారించాలి**
**-మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము కరుణాకర్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 9:

పంట దిగుబడిపైననే కాకుండా వాటి నాణ్యత విషయంలోనూ రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పెద్దపెల్లి విషయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము కరుణాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని గౌరెడ్డి పేట గ్రామం లో వరిధాన్యం కొనుగోలు కేంద్ర ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కళ్లాల నుంచి కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి ముందు వాటిని ఎండలో ఆరబెట్టాలని, తేమ లేకుండా చూసుకోవాలన్నారు. నాణ్యత విషయంలో అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో డబ్బులను వేయడం జరుగుతుందన్నారు. రైతులకు మేలు చేకూర్చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం మద్దతు ధర పెంచిందని ఆయన గుర్తు చేసారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమం లో గౌరెడ్డి పేట తాజా మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్, కొమ్ము అభిలాష్,అశోక్, రాజగట్టు రైతులు పాల్గొన్నారు.

# రేణి సంజువ్ కు ఆర్థిక సాయం అందజేత

-కోటగిరి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో...



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 9.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రేని సంజీవ్ కుమార్ ఇటీవల ద్విచక్ర వాహనంపై పడి తలకు బలమైన గాయం కావడంతో ఆయన కొన్ని రోజులు హాస్పిటల్ నందు చికిత్స పొంది ఇంటికి రావడంతో కోట గిరి మండల ఎంఆర్పీఎస్ నాయకులు అతని కుటుంబానికి పరామర్శించారు. సంజువ్ భార్యతో మాట్లాడి ఆయన ఆరోగ్య పట్ల పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. రేని సంజీవ్ కుమార్ కుటుంబ పరిస్థితి తెలుసుకొని ఆయన కుటుంబానికి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు 8వేల 650 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఆయనతో మాట్లాడుతూ.... డాక్టర్ చెప్పినవన్నీ సలహాలు సూచనలు పాటిస్తూ సరి అయిన సమయానికి మందులను వాడుతూ మీ కుటుంబానికి, పిల్లలకు అండగా ఉంటూ ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హస్గుల శ్రీకాంత్ ఉపాధ్యక్షులు కన్నం శ్రీనివాస్ దినేష్ నవీన్ సాయి కృష్ణ చింటూ కృష్ణా పోశెట్టి కొత్తపల్లి రేణి సంతోష్ ఎమ్మార్పీస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ తో కలిసి విస్తృత ప్రచారం



కరీంనగర్ తెలంగాణ పత్రిక నవంబర్ 9:

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారం చివరి రోజైన ఆదివారం షేక్ పేటలో గల 61, 62వ బూత్ లలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కార్మిక, గనుల శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సునీతా రావులతో కలిసి ఆయన గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూకాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓట్లేసి భారీ మెజారిటీతో గెలిపివ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే చేసి చూపించిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనాదిగా గరీబోళ్లకు అండగా ఉంటుందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, పార్టీ నాయకులు బండారు రమేష్, నందగిరి రవీంద్ర చారి, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని. పత్రీ జీ జన్మదిన వేడుకలు. బోధన్ టీడీపీ కళ్యాణ మండపంలో ఘనంగా జరుపుకున్నారు



తెలంగాణ పత్రిక బోధన్. నవంబర్.8.



బోధన్ పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో మూడు రోజులపాటు పత్రీజీ మహా అవతారణ వేడుకలు పత్రీజీ జన్మస్థల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ధ్యానం యొక్క ఉపయోగాలు,ధ్యానం చేసే పద్ధతి పై అవగాహన కలిపిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సుభాష్ పత్రీ శిష్య బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ ,ఆంధ్ర నుండి వెయ్యి మందికి పైగా ద్యానకేంద్రానికి తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో నల్ల గంగారెడ్డి, డాక్టర్ నీలిమ, ట్రస్ట్ సభ్యులు రాజు, వెంకటేష్ ,లత,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు

- కామారెడ్డిలో పూల వర్షంతో అపూర్వ స్వాగతం..

కామారెడ్డి టౌన్, నవంబర్ 9 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (RSS) శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన పథ సంచలన్ (ర్యాలీ)కు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. స్వయం సేవకులు నిర్వహించిన ఈ భారీ ప్రదర్శన సందర్భంగా, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల వర్షం కురిపిస్తూ సంఘ్ కార్యకర్తలను ఉత్సాహపరిచారు.

-ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి భాగస్వామ్యం

ఈ పండుగ వాతావరణంలో జరిగిన ర్యాలీలో స్థానిక శాసనసభ్యులు వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు. ఆయన స్వయం సేవకులతో కలిసి ర్యాలీలో నడిచి, సంఘ్ శతాబ్ది ఉత్సవాలకు తన మద్దతును తెలిపారు.



ఎమ్మెల్యే పాల్గొనడం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

-జయజయ ధ్వానాలు, ఉత్సాహభరిత వాతావరణం

పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో జై శ్రీరామ్, భారత్ మాతా కీ జై వంటి నినాదాలతో వాతావరణం మారుమోగింది. యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రమశిక్షణతో కూడిన ప్రదర్శనను విజయవంతం చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వందేళ్ల ప్రస్థానాన్ని, దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.

-సంఘ్ లక్ష్యాలు, కార్యక్రమాలు:

భారతీయ సంస్కృతి, విలువలను కాపాడటం. సమాజంలో సేవ, క్రమశిక్షణను పెంపొందించడం. సంఘ్ యొక్క భవిష్యత్తు కార్యాచరణను వివరించడం. ఈ ర్యాలీ సంఘ్ కార్యకర్తల్లో, ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపి, శతాబ్ది ఉత్సవాల సందేశాన్ని కామారెడ్డి జిల్లా నలుమూలలకు తీసుకెళ్లిందని నిర్వాహకులు తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే వంట బంద్

- సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్
- జిల్లా మహాసభలో నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి టౌన్, నవంబర్ 9 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా మహాసభ ఈరోజు పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వంట చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న 2 కోట్ల 28 లక్షల బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తేదీ లోపు వంట బిల్లులు వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ యూనిఫారం గుర్తింపు కార్డు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటే వాటిని చెల్లించకుండా ఎమ్మెల్యే, హెడ్మాస్టర్లు టీచర్లు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టమని ఒత్తిడి చేయడం సరికాదన్నారు ఇప్పటికే అప్పుల పాలైనటువంటి కార్మికులకు మెనూ అమలు చేయడం సాధ్యం కాదని తెలియజేశారు. మధ్యాహ్న భోజన వంట కార్మికుల్లో మెజార్టీ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన పేద కిందిస్థాయి తరగతి ప్రజలు వాళ్ళు ఈరోజు అప్పుల బాధలు భరించలేక ఇంట్లో ఉన్న సామాన్లు తాళిబొట్లు తాకట్టు పెట్టి బతుకుతెరువు కోసం ఈరోజు వంట కార్మికులుగా కొనసాగుతున్నారు కాబట్టి అధికారులైనా ఎమ్మెల్యే మానవత దృక్పథంతోని వాళ్ళ బిల్లులు ఇచ్చేందుకు కృషి చేయాలని అప్పటివరకు ఒత్తిడి చేసి వాళ్లను మానసిక వేదన గురిచేసి ఇబ్బందులకు నెట్టకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ముదాం అరుణ్ రాజనర్సు మోహన్ దశరథ్ కృష్ణ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో రానున్నది..కాంగ్రెస్ ఘన విజయమే

-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

-రాష్ట్ర మంత్రులు పొంగులేటి, అజారుద్దీన్ తో కలిసి విస్తృత ప్రచారం

(తెలంగాణ పత్రిక నవంబర్ 9 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రానున్నది కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయమేనని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో భాగంగా.. గత 15 రోజులుగా ప్రచారం చేస్తున్న ఎంపి రఘురాం రెడ్డి.. ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి కొల్లూరు



కాలనీలో.. విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి విశేష కృషి జరుగుతోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని, అన్ని ప్రాంతాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేసేందుకు రేషన్ షాపు లు ఏర్పాటు చేశామని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి, నాయకులు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలపై యువత చైతన్యం కావలసిన అవసరం ఎంతైనా ఉంది

-గ్రామాల అభివృద్ధి పై యువత మార్పు చైతన్యం అవసరం

భిక్నూర్, నవంబర్ 09, ( తెలంగాణ పత్రిక)

ఒకప్పుడు రాజకీయాలు అంటే అనాసక్తి చూపిన యువతరం ఇప్పుడు పూర్తి జ్ఞానంతో, చైతన్యంతో ముందుకు వస్తున్నారు. కామారెడ్డి జిల్లాభిక్నూర్ గ్రామ యువతలో ఎన్నికలు, ప్రభుత్వ పాలన పట్ల పెరిగిన ఈ అవగాహన అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది, కేవలం ఓటు వేయడం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం, సరైన నాయకుడిని ఎన్నుకోవడంపై వీరు దృష్టి సారిస్తున్నారు. విధానాలపై లోతైన విశ్లేషణ ఈ యువత కేవలం నాయకుల వ్యక్తిగత ప్రతిష్టను చూడకుండా, వారి విధానాలు మరియు ప్రణాళికల పై లోతైన చర్చలు చేస్తున్నారు. నిజమైన సమాచారం: యువకులు సోషల్ మీడియాను కేవలం వినోదం కోసం కాకుండా, ప్రభుత్వ పథకాలు, స్థానిక సమస్యలు, బడ్జెట్ కేటాయింపులు వంటి అంశాలపై నిజమైన



సమాచారాన్ని సేకరించడానికి వినియోగిస్తున్నారు. తప్పుడు వార్తలను సులభంగా గుర్తిస్తున్నారు. ప్రశ్నించే గొంతుక: స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల పనితీరుపై నిర్భయంగా ప్రశ్నిస్తున్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం సామూహికంగా కృషి చేస్తున్నారు. ప్రలోభాలకు దూరం: ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం వంటి ప్రలోభాలకు పూర్తిగా దూరంగా ఉండాలని వీరు నిర్ణయించుకుంటున్నారు. ఓటు హక్కును పవిత్రమైన ఆయుధంగా భావిస్తున్నారు. గ్రామంలోని ఈ సానుకూల మార్పును పెద్దలు, మేధావులు స్వాగతిస్తున్నారు. గ్రామ పెద్ద మాట్లాడుతూ, "రాజకీయాలపై యువతలో ఇంతటి చైతన్యం రావడం మన గ్రామానికి ఒక వరం. వారు చురుకుగా ఉంటేనే నాయకులు బాధ్యతగా ఉంటారు. మన గ్రామ భవిష్యత్తు ఇప్పుడు సరైన చేతుల్లోకి వెళ్తుంది" అని అన్నారు. యువకుడు/యువతి (మరొకరి పేరు) స్పందిస్తూ, "రాజకీయాల ప్రభావం మన చదువు, ఉద్యోగం, ఆరోగ్య సంరక్షణపై ఉంటుంది. అందుకే మేము వాటిని అర్థం చేసుకుని, సామాజిక బాధ్యతతో ఓటు వేయాలని నిర్ణయించుకున్నాము. మార్పు మన నుంచే మొదలవ్వాలి," అని తెలిపారు. భవిష్యత్తుకు భరోసా యువతలో వచ్చిన ఈ పరివర్తన గ్రామ రాజకీయాలకు కొత్త దిశను చూపుతోంది. చైతన్యవంతమైన, విజ్ఞానవంతమైన యువతరం తమ గ్రామాభివృద్ధికి, మెరుగైన ప్రజాస్వామ్యానికి పటిష్టమైన పునాది వేస్తున్నారు అనడంలో సందేహం లేదు. ఈ మార్పు ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలవాలని ఆశిద్దాం.

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న లక్కబత్తిని రవికుమార్

-40 వ సారి రక్తదానం

-అత్యవసర పరిస్థితుల్లో ఉన్న యువకునికి సకాలంలో ప్లేట్ లెట్స్ అందజేత

కామారెడ్డి, నవంబర్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజి హెచ్ వైద్యశాలలో అత్యవసరంగా లింగంపేట్ చెందిన శ్రావణ్ (20) కు ఏ పాజిటివ్ తెల్ల రక్తకణాలు అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్క బత్తిని రవికుమార్ వెంటనే స్పందించి కేబీఎస్ రక్తనిధి కేంద్రంలో ప్లేట్ లెట్స్ ను అందజేయడం జరిగిందని అన్నారు.




ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమైన వ్యక్తి అని కోట్ల రూపాయల డబ్బులు ఉన్న ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ముందుకు రాని నీటి తరుణంలో తోటి వారి ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో సంవత్సరంలో నాలుగు సార్లు ఎర్ర రక్త కణాలను మూడుసార్లు తెల్ల రక్త కణాలను అందజేస్తూ సేవ చేయడానికి డబ్బు అవసరం లేదని మంచి మనసు ఉంటే చాలు అనే సందేశాన్ని ఇస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా నిలవడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నో సందర్భాల్లో దూర ప్రాంతాలకు వెళ్లి కూడా సకాలంలో గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, డెంగ్యూ వ్యాధి బాధితులకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచిన రవికుమార్ కు అభినందనలు తెలియజేశారు వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి యువత ముందుకు రావాలని అన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
సోమవారం,
నవంబర్ 10 2025
కరీంనగర్



# సామూహిక సత్యనారాయణ వ్రతం కరపత్రాలు విడుదల చేసిన చైర్మన్ చీకట్ల మొండయ్య

ఓదెల నవంబర్ 9 (తెలంగాణ పత్రిక )

జిల్లాలోని అతి పెద్ద. శైవ పుణ్యక్షేత్రమై అయినటువంటి. ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీకమాసం ఏకాదశి తేదీ 15. 11. 2025. రోజున సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చీకట్ల మొండయ్య ఆలయ ఈవో బి సదయ్యతో పాటు కలిసి ఆదివారం సత్యనారాయణ వ్రతం కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మన ఓదెల గ్రామంలో హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న అటువంటి మల్లికార్జున స్వామి దేవస్థానంలో శివకేశవుల అత్యంత ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసంలో మన భాగ్య విశేషం చేత భక్తుల కోరిక మేరకు ఈ సంవత్సరం నుండి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతమును జరిపించడానికి దేవస్థానం చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి



నిర్ణయించడం జరిగిందని భక్తులందరూ ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం లో పాల్గొని భగవత్ అనుగ్రహానికి పాత్రులు కాగలరని కోరారు అదేవిధంగా భక్తులు పూజా కార్యక్రమానికి పాటించవలసిన నియమాలు వ్రతంలో పాల్గొను దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొనేవారు అరగంట. ముందుగా రావాలని అదేవిధంగా పూజ సామాగ్రి వ్రతంలో పాల్గొని భక్తులు తమ వెంట తెచ్చుకోవలసిన సామాగ్రి కలశం చెంబు రాగి లేక ఇతడిది అయినా పర్వాలేదు స్టీల్ ప్లేట్లు రెండు. స్టీల్ గిన్నెలు చిన్నవి. ఉద్దరిని చెంచే ఒకటి. కొబ్బరికాయలు 2 కొన్ని విడిపూలు మిగతా వ్రత సామాగ్రి ఆలయం నుండి సమకూర్చబడతాయని తెలిపారు ఈ వ్రతంలో పాల్గొనే జంటలు 500 రూపాయలు రుసుము చెల్లించి ముందుగా రసీదు తీసుకోవాలని కోరారు . సంప్రదించవలసిన నెంబర్లు. చీకట్ల మొండయ్య చైర్మన్ మొబైల్ నెంబర్ 9849 77 8526 ఎ. నరసింహ ఆచార్య 99 082 88 243 ఎం భూమయ్య రికార్డు అసిస్టెంట్ 96521 36 364 కు సంప్రదించి 500 రూపాయలు చెల్లించి రసీదు పొందవలసిందిగా చైర్మన్ చీకట్లో ముండయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి సదయ్య జూనియర్ అసిస్టెంట్ ముదసాని కుమారస్వామి ధర్మకర్తలు ఉప్పల శ్రావణ్ కుమార్ తో పాటు ఒగ్గు పూజారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లూరు 2BHK కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 9 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా కొల్లూరు 2BHK కాలనీలో ఈ రోజు నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న చర్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాలనీలోని లబ్ధిదారుల సమస్యల శాశ్వత పరిష్కారం, ఇతర సౌకర్యాల కల్పనపై సహచర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి, కౌన్సిలర్ భరత్‌లతో కలిసి చర్చించినట్లు తెలిపారు. కొల్లూరు 2BHK కాలనీలో సుమారు 16 వేల కుటుంబాలు, 48 వేలకుపైగా ప్రజలు నివసిస్తున్నారని పేర్కొంటూ, ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మంత్రి తెలిపారు. వారం క్రితం ఇచ్చిన హామీ ప్రకారం కాలనీ వాసుల సమస్యలను 24 గంటల్లోనే పరిష్కరించామని చెప్పారు. సన్నబియ్యం లబ్ధిదారులకు రేషన్ షాపు,





కాలనీలోపల ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కాలనీవాసుల భద్రత కోసం శాశ్వత పోలీస్ స్టేషన్ నిర్మాణం ప్రారంభించామని, తాత్కాలిక ఔట్‌లెట్ పోలీస్ స్టేషన్‌ను 24 గంటల్లోనే ఏర్పాటు చేశామని వివరించారు. గతంలోనే ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు, అత్యవసర సేవల కోసం రెండు అంబులెన్సులు అందించినట్లు తెలిపారు. అలాగే కబరస్థల ఏర్పాట్లకు చర్యలు ప్రారంభించామని తెలిపారు. కాలనీలో అర్హులైన పేదలందరికీ గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని మంత్రి చెప్పారు. వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, కాలనీలో షాపుల ఏర్పాట్లకు త్వరలో టెండర్లు వేస్తామని తెలిపారు. "ఇవన్నీ సమగ్రంగా అమలవాలంటే కాలనీవాసులు కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. ఇది పేదల పక్షపాతి ప్రభుత్వం. కొల్లూరు కాలనీ ప్రజల అన్ని సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయి" అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కొల్లూరు కాలనీవాసుల దీవెనలు కూడా ప్రజా ప్రభుత్వంపై ఉండాలని కోరారు.

# సైబర్ సింబా వలంటీర్ లోగో ఆవిష్కరణ..









**-సైబర్ నేరాల నివారణకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంలాగా ప్రచారం- డీజీపీ శివధర్ రెడ్డి**

**-జాగృత్ హైదరాబాద్ సురక్షిత్ హైదరాబాద్' తో ప్రచారం: వీసీ సజ్జనార్**

**-స్వీయ అవగాహనతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 09:

స్వీయ అవగాహనతో సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయొచ్చని డీజీపీ బి.శివధర్ రెడ్డి అన్నారు.గత పదేళ్లుగా సైబర్ నేరాల సంఖ్య క్రమేణా పెరుగుతుందని, వాటి నివారణకు తెలంగాణ వ్యాప్తంగా ఒక ఉద్యమంలాగా ప్రచారం నిర్వహించాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. హైదరాబాద్ కవాడిగూడ లోని జలవాయు విహార్ కమ్యూనిటీ హాల్‌లో "జాగృత్ హైదరాబాద్,సురక్షిత్ హైదరాబాద్ నినాదంతో తలపెట్టిన సైబర్ క్రైమ్స్ అవగాహన కార్యక్రమాన్ని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ తో కలిసి ఆదివారం డీజీపీ బి. శివధర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. సైబర్ సింబా లోగో, క్యూఆర్ కోడ్‌ను వారు ఆవిష్కరించి బ్యాడ్జీలను వలంటీర్లకు అందజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ సాధారణ సమస్య కాదని, ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని అన్నారు. ఫోన్ కాల్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఇంటరాక్షన్‌తోనే నేరాలు చేస్తున్నారని, ఎవరు ధనవంతులు, ఏ లొకేషన్ లో ఎవరు ఉంటారు,వయస్సు వంటి వివరాలు అన్నీ తెలుసుకొని సులువుగా టార్గెట్ చేస్తున్నారని చెప్పారు.ఇంట్లో ఉన్న మహిళలు, వృద్ధులు,గృహిణులు ప్రధాన లక్ష్యంగా మారుతున్నారని, ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు ఫోన్లు చేసి భయపెట్టి మోసం చేస్తున్నారని వివరించారు.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సైబర్ బాధితులు తగ్గేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. నేరాల నివారణకు సైబర్ పెట్రోలింగ్ చేస్తున్నామని వివరించారు.సైబర్ నేరాలకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమంలో యువకులు, రిటైర్డ్ వ్యక్తులు, ప్రముఖులు అందరూ భాగం కావాలని,ఒకరు పది మందికి, పది మంది ఇరవై మందికి చెబితే ఇది ఒక పెద్ద ఉద్యమంలాగా మారుతుందని అన్నారు.ప్రతి ఇంటిలోనూ కనీసం ఒకరు ఈ మోసాల గురించి అవగాహన కలిగిన ఒక సైబర్ సింబా ఉంటే సమాజంతా సురక్షితంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనర్ మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడి హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రతి రోజు సగటున రూ.కోటి వరకు పోగోట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆశ,భయాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. వీటి నియంత్రణకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో "జాగృత్ హైదరాబాద్ సురక్షిత్ హైదరాబాద్ నినాదంతో సైబర్ క్రైమ్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు అనుమానాస్పద కాల్స్,లింక్స్, యాప్స్‌ను నమ్మవద్దని, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు,బ్యాంకింగ్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.బలమైన పాస్‌వర్డ్‌లను వాడాలని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను అజ్ఞాత వ్యక్తులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైనవారు తక్షణమే 1930 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్.జిఓవి.ఇన్ ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వారితో సైబర్ ప్రతిజ్ఞను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ ప్రతిజ్ఞచేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు సీపీ క్రైమ్స్ ఎం.శ్రీనివాస్,జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్,డీసీపీ సైబర్ క్రైమ్ ధార కవిత,జోనల్ డిసిపిలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

# లక్కీ లేడీస్ ఎంపోరియం ఫ్యాన్సీ స్టోర్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

కూకట్‌పల్లి నవంబర్ 9 (తెలంగాణ పత్రిక)

కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని తులసీనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ లేడీస్ ఎంపోరియం ఫ్యాన్సీ స్టోర్‌ను ఆదివారం డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతున్న ఈ సమయంలో ఇలాంటి దుకాణాలు ప్రాంత అభివృద్ధికి, మహిళా సాధికారతకు దోహదం చేస్తాయన్నారు. షాపు యజమానిని అభినందిస్తూ, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంగారు, సాంబయ్య, అంకిత్, పాండు, సత్యమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 15వ తేదీన కార్తీకమాస వనభోజనాలు



సంగారెడ్డి నవంబర్ 09 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు వెంకట హర హరి కిషన్ తెలిపారు. సంగారెడ్డి లోని సంఘ భవనంలో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పండరి మహిళా అధ్యక్షురాలు మంజుల కూడా పాల్గొన్నారు.

# సంగారెడ్డి విద్యపీఠం లో ఉచిత నృత్య కీబోర్డు శిక్షణ కార్యక్రమాలు



సంగారెడ్డి నవంబర్ 09 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి మండల్ అసలు వారి శివారులోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఆదివారం వస్తా కీబోర్డ్, నృత్య సాంస్కృతిక తబల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన ఈ శిక్షణ లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నేర్పించడమే లక్ష్యమని పీఠాధిపతి శ్రీ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు.

# బెంజి కారు కాదు గంజికి కనెక్ట్ అయ్యాను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి నవంబర్ 09 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....

తనకు బెంజ్ కారుతో సంబంధం లేదని తాను గంజికి కనెక్ట్ అయ్యానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ, ఒకప్పుడు గంజి తాగిన వారు దానిని మర్చిపోతున్నారని తాను కూడా గంజి తాగిన అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోనని పేర్కొన్నారు. బెంజ్ కార్ తో కాకుండా గంజి తాగిన అనుభవంతోనే తాను ముందుకు వెళ్తున్నానని ఆయన స్పష్టం చేశారు. బెంజ్ కార్ లో తిరిగి వారు అన్ని మర్చిపోయి గతం తో పోల్చుకుంటే ఇప్పటికి వారు గంజిరాయే పరిస్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. బెంజ్ కార్ కంటే గంజినయమని స్థాయిలో ఉండడం ఎమ్మెల్యేగా చేసిన జగ్గారెడ్డి విచారకర మాటలు మాట్లాడడం అందరినీ ఆశ్చర్యపరిచాయి. అందుకే అంటారు జగ్గారెడ్డి అంటే సంగారెడ్డి, సంగారెడ్డి అంటే జగ్గారెడ్డి అని గంజి కూడా తాగి బతికిన రోజులు నాకు ఉన్నాయని ఆయన చెప్పడం అనుభవంతో తాను ముందుకు వెళుతున్నానని స్పష్టం చేయడం అభినందనీయమని అందరూ కోరుతున్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న తాటి



అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 9, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు కారుకొండ రామకృష్ణ-జయలక్ష్మి దంపతుల కుమార్తె పూజిత- రఘురాం వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బూర్గంపహాడ్,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంకిత మల్లికార్జున రావు , కొక్కెరపాటి పుల్లయ్య , మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆహ్లాదకర వాతావరణం వన సమారాధన



తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 9

దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వన సమారాధనలో భక్తి భావంతో వాసవి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు, శివకేశవ నామస్మరణతో ఆధ్యాత్మికతను చాటారు. అనంతరం సభ్యులు వివిధ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కార్తీకమాసం ఆధ్యాత్మిక పరంగా ఎంతో ప్రాధాన్యత గలదని, వన సమారాధన వంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంఘ ఐక్యత, స్నేహభావం, సేవాస్ఫూర్తిని పెంపొందించుకునే అవకాశం ఇలాంటి వేడుకలతో కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధారా ప్రసాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, పైడి వెంకటేశ్వరావు, దారా మల్లికార్జున రావు,మాడా లక్ష్మి నారాయణ, పైడి సాయి,పోసి, ప్రదీప్, వినోద్, సాయిరాం, సురేష్, సతీష్,రవి, వెంకటేశ్వరావు, యశ్వంత్

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు లో కాంగ్రెస్ గెలుపు ఖాయం ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 9, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ రాబోయే మూడు రోజులే ప్రచారానికి అత్యంత కీలకం అని మీడియాతో మాట్లాడుతున్న జారె..ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పథకాల గురించి వివరించడంతో పాటు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టగలిగాం. కాంగ్రెస్ విజయంలో మహిళలే కీలకమైనందున వాళ్ల తో ఈ వారం పాటు మమేకమై ప్రచారం నిర్వహించాం... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో తప్పకుండా నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుస్తారని ఈ మీడియా ద్వారా తెలియజేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నాకు అప్పచెప్పిన పని విజయవంతంగా పూర్తి చేశానని నా మనసు పూర్తిగా అనుకుంటున్నాను నాతోపాటు భాగస్వాములై ప్రచారం చేసిన నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు..

## కంది రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

సంగారెడ్డి నవంబర్ 09 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి......





సంగారెడ్డి జిల్లా కంది మండలం ఆదివారం తెల్లవారుజామున కవలంపేట జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సును తుఫాన్ వాహనం వెనుక నుంచి ఢీకొన్న సంఘటనలో నారాయణఖేడ్ మండలం చాంద్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన బాలయ్య (46) అక్కడేకక్కడే మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలతో వారిని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 9 తెలంగాణ పత్రిక



ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు కళానృత్యనికేతన్ గురువులు శ్రీమతి బిందు అభినయ్ గారి శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది, భజమానస , అష్టలక్ష్మి, అంబానీరాజనం, అన్నమాచార్య కీర్తన, పూజానృత్యం, మోదమున, రామచంద్రయ్య, ఝుమ్ ఝుమ్, జతిస్వరం, నమఃశివాయతే, జయము జయము, హిందోళ తిల్లాన అంశాలను అశ్విత, మంజుశ్రీ, హర్షిక, అనన్య, హిమ వర్ధిని, నిధి, రిషిత, రిషిక, మనస్విని, ఆరాధ్య, గీర్షిక, శ్రీహిత, సిదిక్ష, దీపికా, మోహిషా, ఛార్విత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కామ్రేడ్ రాసూరి యాకన్న స్తూపం ఆవిష్కరణ సభ

-కా,, రాసూరి యాకన్నకు విప్లవ జోహార్లు!
-కా,, రాసూరి యాకన్న స్ఫూర్తితో ప్రతిఘటనా పోరాటాలు నిర్మించాలి!
-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకుడు కామ్రేడ్ పడిగే శ్రీను

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-






మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని మచ్చర్ల బస్టాండ్ సమీపంలో, కామ్రేడ్ రాసూరి యాకన్న స్థూపం ఆవిష్కరణ సభ సందర్భంగా, మచ్చర్ల (పాటిమీది గుంపు) నుండి మేన్ రోడ్ బస్సు స్టేజి వరకు బారీ ప్రదర్శన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళా కారులు, డప్పు డ్యాన్స్ లతో కా,, రాసూరి యాకన్న స్థూపం నిర్మించిన వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కామ్రేడ్ రాసూరి యాకన్న స్తూపాన్ని, జెండాను కామ్రేడ్ ఆరెల్లి కృష్ణ ఆవిష్కరించారు. అనంతరం 2 నిమిషాలు ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరులకు జోహార్లు! అమర వీరుల ఆశయాలను కొనసాగిద్దాం! ప్రతిఘటనా పోరాటం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ.. అరుణోదయ రాష్ట్ర నాయకులు కా,, గుండె శ్రీను అమర వీరులను స్మరిస్తూ పాట పాడిన అనంతరం, సభకు అధ్యక్షత కా,, జోగ రణదీర్ వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అరెల్లి కృష్ణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ సభలు నవంబర్ మొదటి వారంలో జరుపుతామని, అందులో భాగంగా కామ్రేడ్ రాసూరి యాకన్న స్థూపం 1995 లో నిర్మాణం చేశాం. ఇట్టి స్తూపం రోడ్ వెడెల్పు లో బాగంగా తీసివేయడం వల్ల పార్టీ నిర్ణయం మేరకు అన్ని వర్గాల ప్రజల అర్థిక సహాయ సహకారాలతో కా,, యాకన్న స్థూపం నిర్మాణం చేపట్టామన్నారు. స్థూపం నిర్మాణానికి సంబంధించిన అన్ని రకములైన సహకారంతో ఈ స్థూపం ఆవిష్కరణ సభ జరుపుతున్నట్లు తెలిపారు. అందుకే స్థూపం నిర్మాణానికి సహకరించిన అందరికీ విప్లవ అభినందనలు తెలియ జేసారు. భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం అనేక మంది విప్లవ కారులు ఈ దోపిడీ వ్యవస్థను కూల్చి, దాని స్థానంలో ఒక నూతన సమ సమాజాన్ని నిర్మించాలనే ఒక మహూత్తరమైన లక్ష్య సాధన కోసం, తమ యొక్క వేడి నెత్తురును 1979 నవంబర్ 7న, కా,, పాలడుగు కృష్ణ ,1994 లో కామ్రేడ్ రాసూరి యాకన్న అనేక మంది విప్లవ కారులు ఈ నేల తల్లి ఒడిలో రక్తం చిందించిందని, ఈ అమర వీరులు జీవించినంత కాలం పీడిత, తాడిత ప్రజల హక్కులకై నిరంతరం పోరాడారు. అడవిలో అన్నల సహకారంతో ఈ ప్రాంతంలో భూమి లేని నిరుపేదలకు ఫారెస్ట్ భూములను నరికించి పంచి పెట్టడం జరిగిందని, పోడు భూములకు హక్కు పత్రాలు సాధించే వరకు ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడారన్నారు. పార్టీ సాధారణ సభ్యుని స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు అమరులైన వారి నాయకుల, కార్యకర్తల త్యాగాలను ఎత్తి పట్టాల్సిన కాలం ఇది. ఈ నవంబర్ మాసంలోనే భారత విప్లవోద్యమంలో అనేక మంది విప్లవకారులు రాజ్యం జరిపిన భూటకప్ ఎన్ కౌంటర్ లో తమ యొక్క అమూల్యమైన ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారు. అందులో ప్రతి ఘటనా పోరాట నిర్మాత కా,, చంద్ర పుల్లారెడ్డి (సిపి), కామ్రేడ్ సత్యనారాయణ సింగ్, కా,, పోట్ల రామ నర్సయ్య, కా,, నీలం రామచంద్రయ్య, కా,, దేవుల పల్లి వెంకటేశ్వరరావు, కా,, తరిమిల నాగిరెడ్డి, కా,, కొల్లా వెంకయ్య, కా,, బత్తుల వెంకటేశ్వర్లు, సాయుధ పోరాట నాయకులు కా,, చార్ మజుందార్, విప్లవ విద్యార్థి సంఘం నిర్మాత కా,, జంపాల ప్రసాద్, కా,, శ్రీపాద శ్రీహరి, కా,, ఎల్లన్న, కా,, సురేష్, కా,, మురళి, కా,, గణేష్,, కా,, ముస్కీ అమర వీరులు కా,, కుమార్, కా,,సుజాత కా,, వెంకన్న, కా,,సైదులు , కా,, లింగన్న, కా,, రమేష్, అనేక మంది విప్లవోద్యమ ఆణిముత్యాలను కోల్పోవడం జరిగిందని, అనారోగ్యంతో కా,, పైలా వాసుదేవరావు, కా,, మాదవన్న, కా,, ముక్తార్ పాషా, కా,, పైలా చంద్రక్క, కా,, బేబక్క, విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు కా,, దుస్సా చేరాలు, కా,, బాబు రావు, కా,, పేరాల సుదర్శన్, కా,, జంగాల విజయ కుమార్, కా,,భూపాల్, కా,, చిన్నం కోటి, కా,, కృష్ణ (ఊట్ల), కా,, దేశెట్టి రామ చంద్రయ్య, కా,,గొగ్గెల లక్ష్మన్న, కా,, బీర బోయిన ముత్తన్న, కా,, గోపాల్, కా,, భాస్కర్, కా,, పొన్నం శేఖర్, కా,, యాదగిరి యుగేందర్, కా,, జిట్టె బోయిన వీరేశం, కా ఈక రామన్న, కా,, అరుణశ్రీ, కా,, తెల్ల బోయిన లక్ష్మయ్య, కా,, పెనక వెంకన్న తదితరులు మరణం పొందారు. అయినా విప్లవోద్యమం ఎన్నడూ వెనుకడుగు వెయ్యలేదు. రాజ్యం విప్లవ కారులను, విప్లవ ఉద్యమాన్ని నిర్మూలించాలని ఎంత ప్రయత్నం చేసినా, ఎంత నిర్బంధం విధించినా, ఎన్ని అక్రమ కుట్ర కేసులను బనాయించిన, జైల్లో నిర్బంధించిన, చలించకుండా పీడిత వర్గాన్ని ఏకం చేయడం కోసం, సవాళ్ళను ఎదుర్కొని నిలబడుతూనే ఉంది. ఈ సభ లో జిల్లా నాయకులు కా,, అలకుంట్ల సాయ్యన్న, జీవన్, రామచంద్రు, బిక్షపతి, సాంబ రాజు, కొండన్న, నరేష్, అనిల్ లు మాట్లాడారు. కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన ఆర్. ఎస్. ఎస్ ( బి. జె. పి) మోడీ- షాల నాయకత్వంలో హిందూత్వ మతోన్మాద పార్టీ తన యొక్క దోపిడీ విధానాలను విచ్చల విడిగా కొనసాగిస్తుంది. ప్రజలను కులం,మతం, పేరు తోటి విభజన చేస్తూ, ప్రజల మధ్య వైషమ్యాలను సృష్టిస్తూ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పని చేస్తుంది. దేశ సంపదను కొల్ల గొడుతుంది. ఆదివాసీ గిరిజన ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నటువంటి విప్లవ కారులను, 2026 మార్చి నాటికి అంతం చేయాలనే ఆపరేషన్ కగార్ పేర 700 మందికి పైగా చంపబడ్డారు. రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో అధికారాన్ని చేపట్టిన రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను (6 గ్యారంటీలను) అమలు చేయకుండా క్రమ క్రమంగా విస్మరిస్తుంది. గత పాలకుల బాటనే నేడు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయాణించడం దురదృష్టకరం. రేవంత్ రెడ్డి సర్కార్ మాటల సర్కార్ గా మారి పోయింది. పీడిత, తాడిత హక్కుల కోసం పని చేస్తున్న విప్లవకారులను అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే భూటకపు ఎన్ కౌంటర్ చేసి, తన యొక్క రక్త దాహాన్ని తీర్చుకుంది. పాలక వర్గ పార్టీ లు ఏవైనా వారికి ఉన్న జెండా, ఎజెండా మాత్రం ఒక్కటే అది పేదలను మరింత పేదలుగా, ధనవంతులను మరింత ధనవంతులుగా మార్చడమే వారికున్న ఏకైక లక్ష్యం. దేశం లో కొనసాగుతున్న అర్ధ వలస- అర్ధ భూస్వామ్య దోపిడీ వ్యవస్థను సమూలంగా కూల్చి వేయకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు పరిష్కారం కావు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తూనే పాలకులు ముందుకు తెస్తున్న అభివృద్ధి నిరోధక దోపిడీ అణచివేత విధానాలపై, ప్రతి ఘటనా పోరాటాలను మరింత పదును పెట్టుకొని ముందు ముందుకే సాగాల్సిన అవసరం నేడు ప్రజలపై ఉన్నది. ఇదే మనం అమర వీరులకు అర్పించే నిజమైన నివాళులు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, సబ్ డివిజన్, నాయకులు కామ్రేడ్ నారాయణ, జనార్దన్, లాలు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆస్తులను కాపాడటం బాధ్యతగా భావించాలి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 9



జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఆస్తులను కాపాడటం బాధ్యతగా భావించాలి.నా ప్రజా జీవితంలో నా బాధ్యతల నిర్వహణలో భవిష్యత్‌కు ఉపయోగపడేలా ఎస్సారెస్పీ ధరూర్ క్యాంపు ఆస్తులను పరిరక్షించాను. దేవాదాయ ఆస్తులను సైతం కాపాడాను.మున్సిపల్ ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను భావించి కాపడటం బాధ్యతగా భావిస్తున్నా.1952 లో జగిత్యాల పట్టణంలో పెట్రోలు డిజిల్,కిరోసిన్, ఔట్‌లెట్ ఏర్పాటు కోసం 20 గుంటల స్థలం వివాదం కిబాలపై జరిగిందని డాక్యుమెంట్ తెరపైకి వచ్చింది.దీనిపై అనేక అనుమానాలు కూడా ఉన్నాయి దారం వీర మల్లయ్య కు స్థలం వినియోగం కోసం ఇచ్చారు.1964 లో స్థల వివాదం తలెత్తింది. అప్పుడు వారు ఓనర్‌షిప్ దాఖలు చేయలేదు. 1975 వరకు కిబాల పత్రం తెరమీదకు రాలేదు ఆ తర్వాత జిరాక్స్ పత్రం తెచ్చారు.కిబాల ద్వారా జరిగిందని డాక్యుమెంట్ తెరకెక్కించారు. దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయి.దార వీరమల్లయ్య ఉన్నన్ని రోజులు కిబాల ఎందుకు తెరమీదకు రాలేదు.ఆయన చనిపోయిన తర్వాత మాత్రమే కిబాల పత్రం వచ్చిందంటే అనుమానాలకు తావిస్తుంది.అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా యాజమాన్య హక్కులపై ఏ కోర్టులోనూ ప్రయత్నం చేయలేదు డివిజన్ బెంచ్ జడ్జిమెంట్‌లో చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు కొనసాగించవచ్చని తీర్పుచెప్పారు.1975 తర్వాత వారసులు కిబాల తెరమీదకు తెచ్చారు.ఎక్కడా కూడా ఓనర్ షిప్‌పై ప్రయత్నాలు చేయలేదు.జిరాక్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేయటం సాధ్యం కాదని హైకోర్టు వెల్లడించింది.మంచాల కృష్ణ ఒరిజనల్ కిబాలను హైకోర్టుకు,డివిజన్ బెంచ్‌కు దాఖలు చేయలేదు.కోర్టులో కేసు గెలువాలంటే ఓరిజనల్ డ్యాక్యుమెంట్ దాఖలు చేయాలి. ఎందుకు చేయలేదు. హైదరాబాద్‌లో లాగా హైడ్రా ఉంటే ఇప్పటికే కూల్చేవారు. వేములవాడలో కోర్టు ఇంజక్షన్ ఉన్నా కోట్టెశారు. కరీంనగర్‌లోనూ స్మితా సబర్వాల్ తొలగించారు. యాజమాన్యపు హక్కులు లేని ఆస్తిని ఇతరులకు ఎలా అమ్ముతావు.అమాయకులకు యాజమాన్యపు హక్కు లేకుండానే కొంత ఆస్తిని అమ్మాడు.దారం వీరమల్లయ్యకు ఇవ్వబడింది.ఇది వారసత్వపు ఆస్తి కాదు.హైడ్రా 60 వేల కోట్ల ఆస్తులను చేజిక్కించికుంది.100 కోట్ల ఆస్తిని కూడా చేజిక్కించుకోవాలి. వీరమల్లయ్య ఉన్నన్ని రోజులు కిబాల తెరమీదికి రాలేదని వాస్తవం కాదా?1952లో ఇస్తే కిబాలలో 1958లో రాశారు.మున్సిపల్ అధికారులు కూడా కుమ్మక్కయ్యారు. అందరిపై చర్యలు తీసుకోవాలి. అండదండలు ఉన్నాయని బెదిరిస్తున్నాడు.మంచాల కృష్ణ దగ్గరకు రాత్రి పూట పోలేదు. ఆర్యవైశ్య సంఘం మద్దతు కోసం ఆయన వద్దకు వెళ్లాను.అందుకు ముందు ఆయన పై రెండు సార్లు ఫిర్యాదు చేశాను. జనరేటర్ ప్రమాదకరంగా ఉందని ఫిర్యాదు చేశాను.జీవన్‌రెడ్డి మంచాల కృష్ణ ఇంటికి వెళ్లాడని పేర్కొనటం విడ్డూరంగా ఉంది.ఎమ్మెల్యే వారి తాతలు కొనుక్కున్నారని సర్టిఫికెట్ ఎలా ఇస్తారు.మీరు డాక్యుమెంట్ చూశారా ఏ పర్పస్ కి ఇచ్చారు ఏంటి మీరు కలెక్టర్ గారు విచారణ కమిటీ వేశారు విచారణ కమిటీ విచారణ చేస్తుంది.ఒక ఎమ్మెల్యే 70 సంవత్సరాల క్రితం వాళ్ల తాతలు ముత్తాతలు కొన్నారని చెప్పడం అనేది విచారణ కమిటీని ప్రభావితం చేస్తుందా చేయదా మీరు విచారణ కమిటీని ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారు.ఇదేనా ఒక ఎమ్మెల్యే బాధ్యత,మీరే సర్టిఫికెట్ ఇస్తే ఇంకేముంది. విచారణ కమిటీని ప్రభావితం చేయాలనే ఒక ఆలోచనతో అనుకూలంగా మల్చుకునే ప్రయత్నం.మున్సిపల్ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారు? సత్యవంతునివి కిబాల ఒరిజనల్‌ను ఎందుకు సమర్పించలేదు ఎమ్మెల్యే ఇప్పటికైన వాస్తవాలు పరిశీలించాలి జడ్జిమెంట్ కాపీ,కిబాల కాపీని తెప్పించుకుని ఎమ్మెల్యే పరిశీలించాలి.ఇది 100 శాతం మున్సిపల్ స్వాదీనం చేసుకోవాలి. అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి తెలియజేసారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

**-బీసీ రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య**

కామారెడ్డి, నవంబర్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాల్సిందేనని 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కామారెడ్డి పట్టణంలోని ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ లో 42 శాతం రిజర్వేషన్ సాధనలో భాగంగా కామారెడ్డిలో ఈ నెల 15 న నిర్వహించనున్న బీసీ ఆక్రోశ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం ఇస్తామని హామీ



ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం ఏడాదికి 20 వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారని, ఒక్కో మండలంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి నవోదయ స్టాండెడ్ లో విద్య అందిస్తామని, జిల్లాకు ఒక బీసీ కళాశాల ఏర్పాటు చేస్తామని, కులవృత్తులు, కుల సంఘాలకు చేయుతనిస్తామన్నారని తెలిపారు. 2023 లో ప్రభుత్వం ఏర్పాటైతే కులగణన కోసమే ఏడాది సమయం తీసుకున్నారని, నాడు ఆర్టికల్ 342(ఏ)3 కింద కులగణన చట్టం చేయవచ్చని ఓ చట్టాన్ని తాను రాసిచ్చానని, దాని ప్రకారం కాకుండా వేరే విధంగా ఇచ్చారన్నారు. రిజర్వేషన్ రాద్ధాంతం జరుగుతుంటే ముసాయిదా డ్రాఫ్ట్ ఇచ్చానని తెలిపారు. తమిళనాడు తరహాలో తెలంగాణలో కూడా రిజర్వేషన్ పెంచుకోవడానికి చట్టాన్ని రాసి ఇస్తే దానిని చూడలేదన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇదొక్కటే మార్గమని సీఎంను పిలుచుకుని ముసాయిదా తయారు చేసుకుని రెండు బిల్లులు తయారు చేసినట్టు పేర్కొన్నారు. ఈ రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే ఆయన కేంద్రానికి పంపారని తెలిపారు.

# శంభుని కుంట పరిరక్షణ కోసం సంతకాల సేకరణ

**-కుంటను సుందరీకరించాలని సిపిఎం డిమాండ్**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 9 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శంభునికుంటను పరిరక్షించి ప్రజా అవసరాల కోసం సుందరీకరించాలని సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, నరసింహారెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నాయిని లలిత, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జి. సునీత తదితరులు మాట్లాడుతూ జనవాసాల మధ్యన ఉన్న శంభునికుంటను భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి




చేయాలని, కుంటలో పేరుకుపోయిన చెత్త, పిచ్చిమొక్కలను వెంటనే తొలగించాలని, కుంట చుట్టుపక్కల వాకింగ్ ట్రాక్లు, పార్కులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కుంట చుట్టుపక్కల పెన్షన్ వేసి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని కోరారు. చుట్టుపక్కల కాలనీవాసులు, మహిళలు, యువకులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున సంతకాలు చేసి తమ మద్దతు తెలిపారు. సేకరించిన సంతకాలను రేపు సోమవారం రోజు జిల్లా కలెక్టర్కు అందజేసి ప్రజల ఆకాంక్షలను తెలియజేయనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జార్జ్, శ్రీనివాస్, సత్తిబాబు, శ్రీనివాస్ రెడ్డి, మహిళా సంఘం నాయకులు సుజాత, మల్లేశ్వరి, యువజన సంఘం నాయకులు సురేష్, హరినాథ్, సిఐటియు, పెన్షనర్స్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తుమ్మల యుగేందర్

(తెలంగాణ పత్రిక నవంబర్ 9 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

ఖమ్మం : స్థానిక స్వర్ణభారతి ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడిగ వెంకన్న కుమార్తె రోహిణి విక్రాంత్ యాదవ్ వివాహ మహోత్సవం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ ప్రాంగణం ఆకర్షణీయ అలంకారాలతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సంతరించుకుంది.



ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు హాజరయ్యారు. వధూవరులకు సకల శుభాలు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, శ్రేయస్సు, విజయాలు చేకూరాలని డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు ఆకాంక్షించారు. పార్టీ విలువలు, విడదీయరాని అభిమానం, పరస్పర అనుబంధం ఇలాంటివే కార్యక్రమాల్లో మరింత బలపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వివాహ మహోత్సవం కాంగ్రెస్ పార్టీ నేతల ఐక్యతను ప్రతిబింబిస్తూ అత్యంత వైభవంగా సుసంపన్నంగా జరిగింది.

# ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ఓదెల నవంబర్ 9(తెలంగాణ పత్రిక )

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన పురస్కరించుకొని గూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిట్ల రాము ముదిరాజ్ తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు శనివారం సాయంత్రం గ్రామ నడిబొట్టున గ్రామ ప్రజల. ముంగిట ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా చిట్ల రాము ముదిరాజ్ మాట్లాడుతూ నా రాజకీయ గురువు ప్రజా బాంధవుడు అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాట తప్పని మడమ తిప్పని నేత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన పురస్కరించుకొని



కేకు కట్ చేసి అన్నదానం కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే విజయ రమణారావు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు అనేక సేవలు అందించి ప్రతి గ్రామం అభివృద్ధి వైపు నడిపిస్తున్న మా ఎమ్మెల్యే కలకాలం అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరడం జరిగిందని



అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి హాజరయ్యారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ జిల్లా డైరెక్టర్ ప్రభాకర్ . ప్రశాంత్. కిషన్ అభిలాష్ .కాముని శ్రీనివాస్ ఎండి బాష్మియా భువనగిరి రాజయ్య సదయ్య తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రోడ్డుమీద గుంతల పూడ్చివేత

నవంబర్ 9 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

రఘునాథపాలెం మండలం: కోయచలక గ్రామ నాయకులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఖమ్మం నుండి చిమ్మపూడి పాపటపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో కోయచలక గ్రామం వద్ద రోడ్డుమీద ప్రమాదకరంగా గుంతలు రాత్రివేళలో దగ్గరగా వచ్చేంతవరకు గుంతలు కనిపించకపోవడంతో కొన్ని బైక్ ప్రమాదాలు కూడా సంభవించాయి మరీ పెద్ద ప్రమాదాలకు ఈ గుంతలు దారి తీయకూడదఅనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది రేగులచలక దొండపాటి రమేష్ ఇంటి ముందు గల ప్రమాదకరమైన గుంతను, కోయచలక, రేగులచలక అంబేద్కర్ సెంటర్ వద్ద గల గుంతను బస్టాండ్ సెంటర్ లోగల పెద్ద గుంతను కాంక్రీట్ తో పతిష్టంగా పూడ్చివేయడం జరిగింది. అదేవిధంగా కోయచలక బీసీ కాలనీలో ప్రధాన రోడ్డుకు లింకు రోడ్డుకు మధ్య కనెక్షన్ ర్యాంప్ లు సరిగ్గా లేకపోవడంతో బైకులు స్కిడ్ గా వెళుతున్నాయి అలా అన్ని వాహనములు ఫ్రీ గా తిరిగెలా 5 ర్యాంపులను నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన



రేగులచలక గ్రామ మాజీ ఉపసర్పంచ్, మాజీ సర్పంచ్, నున్న వెంకటేశ్వరరావు, కొర్లపాటి రామారావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు. స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మద్దాల శ్రీను, తోట రవి, మేళ్లచెర్వు భద్రయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యాదవ సంగం కార్తీకమాస వనభోజన మహోత్సవం

**- కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రవికుమార్ యాదవ్**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 9.



ఈరోజు బి.హెచ్.ఈ.ఎల్ ఓబీసీ కార్యాలయం వద్ద మరియు బీరంగూడ గుట్ట భ్రమరాంబిక మల్లికార్జునస్వామి ఆలయం వద్ద యాదవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహించుకోవడం చాల ఆనందకరమైన విషయం అని అన్నారు, వనభోజనాలు, సమావేశాలు మాత్రమే కాకుండా యాదవ సోదరులు అందరూ కలిసి ఒక కమిటీ నీ ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కమిటీ ఆర్థికంగా , సామాజికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారి ఆరోగ్యపరమైన, విద్యాపరమైన , మాట సాయం అందించి మనం అందరినీ వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు, నా వంతు సహాయ ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఎలాంటి సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బసవరాజ్ యాదవ్, మహేష్ యాదవ్, నగేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నంద గోపాల్, పాములేటి యాదవ్, రాజు యాదవ్, అంజయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్ మరియు సంఘ నాయకులు,యాదవ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

# లంబాడీల వనభోజనం మహోత్సవ కార్యక్రమం విజయవంతం.



(తెలంగాణ పత్రిక నవంబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం రఘునాథపాలెం ఆర్ జి బి మామిడి తోటలో ఆదివారం లంబాడి కులా ఉద్యోగ , ఉపాధ్యాయ , రాజకీయ , వ్యాపార వర్గాలకు చెందిన వేలాడి కుటుంబాలు ఏకమై కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా సాంప్రదాయ , సాంస్కృతిక పద్ధతిలో ఘనంగా జరుపుకున్నారు . మర్చిపోతున్న లంబాడీల వేసా, భాష , సంప్రదాయలను ఈతరం పిల్లలకు అర్థమయ్యేలా కట్టుబాట్లను నేర్పించి ఉన్నత చదువులు చదివించి దేశానికి సమాజానికి ఉపయోగపడేలా చూడాలి అన్నారు . రాజకీయ రంగంలో సైతం ఐక్యమత్యంగా ఉండి రాజాధికారం దిశగా అడుగులు వేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో కన్వీనర్ పోరిక రాములు నాయక్ , కో కన్వీనర్ భూక్య మంగ్యా నాయక్ , ట్రెజరర్ మంగిలాల్ జాదవ్ , ప్రముఖులు మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి , హరిప్రియ నాయక్ , ఖమ్మం మాజీ మేయర్ పాపాలాల్ , టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ , కుల సంఘం నాయకులు రాజకుమార్ జాదవ్ , బిక్షపతి రాథోడ్ , బాల్ సింగ్ , జి రమేష్ , కిషన్ నాయక్ , దశరధి నాయక్ , చక్రవర్తి , హదిరామ్ , పాపాలాల్ , రామారావు , బన్సీ లాల్ , సీతారాం , దేవా సింగ్ , నాగు , దాసు , గౌతమి , జ్యోతి , ఇందిరా తదితరులు పాల్గొన్నారు .

# అనాజ్ పూర్ లో పద్మావతి సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం



అబ్దుల్లాపూర్ మెట్ నవంబర్ 09 (తెలంగాణ పత్రిక):-

అబ్దుల్లాపూర్ మెట్ మండలం,అనాజ్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం పద్మావతి సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ప్రారంభించి సూపర్ మార్కెట్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఆధునిక సౌకర్యాలతో నాణ్యమైన సరుకులు ఒకే చోట లభించడం ఆనందకరమని,స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఇలాంటి వ్యాపారాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యాజమాన్యం లింగ స్వామి,వెంకట ప్రసాద్,శ్రీనివాస్,లింగం అబ్దుల్లాపూర్ మెట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర లింగం గౌడ్,పంది పెంటయ్య,అల్లి యాదయ్య,పాలడుగు నాగార్జున,సుర్వి పోచయ్య,నర్సింహ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్న హైదరాబాదీ అరెస్ట్..!!

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 09:



దేశంలో ఉగ్రదాడులకు కుట్ర చేస్తున్న ముగ్గురిని గుజరాత్ టెర్రరిస్ట్ స్క్వాడ్ అరెస్టు చేసింది. దాడులు చేసేందుకు ఆయుధాలు సరఫరా చేస్తున్నారని ఆ రాష్ట్రంలో టోల్ ప్లాజా సమీపంలో అరెస్ట్ చేశారు.దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉగ్రదాడులు చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు ఏటీఎస్ అధికారులు గుర్తించారు.పట్టుబడిన వారిలో హైదరాబాద్ కు చెందిన సయ్యద్ అహ్మద్ మొయిద్దీన్ ఉండటం నగరంలో కలకలం రేపుతోంది..

## ఆడికేష్ లింగమయ్య దేవాలయ చిత్రపటం భగవద్గీత బుక్ బహుకరణ.

–బీర్కూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో....



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 9.

కోటగిరి మండలంలోని లింగాపూర్ శివారులో అడికేష్ లింగమయ్య దేవాలయ పునర్నిర్మాణం అడ్కస్ పల్లి గ్రామానికి చెందిన మమ్ములనేని రాజశేఖర్ పద్మశ్రీ వీణా దంపతులు 3.5 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. దేవాలయ ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమం సందర్భంగా రెండవ రోజు ఆలయంలోని గజస్తంభ పూజ విగ్రహ ప్రతిష్టాపన పూజలు వేద పండితులు ఘనంగా నిర్వహించారు ఈ పూజల్లో బీర్కూర్ లైన్స్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొని ఆలయ దాత ఆలయ చైర్మన్ మమ్మలనేని రాజశేఖర్ దంపతులకు దేవాలయ చిత్రపటం హిందూ ధర్మ గ్రంథం భగవద్గీత పుస్తకాన్ని బహుకరించారు. అనంతరం బీర్కూర్ లయన్స్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయ, ఆలయ కమిటీ చైర్మన్ దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ లయన్స్ అధ్యక్షులు సీతాలే రమేష్ ఉపాధ్యక్షలు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ విజయం కోసం పాంచాల రాయునికి ప్రత్యేక పూజలు



వరంగల్ జిల్లా నవంబర్ తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి లంకాల దిలీప్ రెడ్డి ఘన విజయం సాధించాలనే సంకల్పంతో, గీసుగొండ మండలంలోని శాయంపేట హావేలి గ్రామంలో ఉన్న ఆది మహాలక్ష్మి సమేత పాంచాల రాయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ ఆధ్వర్యంలో జరిగింది. కాకతీయుల కాలంలో నిర్మితమైన ఈ ప్రాచీన దేవాలయంలో అర్చకులు వేద మంత్రాలతో పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి, 15వ డివిజన్ అధ్యక్షుడు ల్యాదేళ్ల ప్రభాకర్, బీజేపీ నాయకులు రంజిత్, జక్క చేరాలు, బుక్య వెంకన్నా పాల్గొన్నారు. పూజ అనంతరం మాట్లాడిన కొంగర రవికుమార్ "జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి లంకాల దిలీప్ రెడ్డి విజయం సాధించి జూబ్లీహిల్స్ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వసిస్తున్నాం. ఈ విజయం తెలంగాణలో బీజేపీ బలాన్ని మరింత పెంచుతుంది" అని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం అందజేత

నర్సంపేట/ దుగ్గొండి నవంబర్ 9 తెలంగాణ పత్రిక



దుగ్గొండి మండలం ,దేశాయిపల్లి ( శంబయ్యపల్లి ) గ్రామంలో ,నిరుపేద కుటుంబానికి చెందిన లాసాని అఖిల్ నానమ్మ లాసాని రాధాబాయి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న , నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల నుసారం, నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ ఎన్నారై శానబోయిన రాజకుమార్ సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం ఆర్థిక సాయం అందజేయడం జరిగింది...బాధిత కుటుంబానికి 50 కేజీలు బియ్యాన్ని అందజేసిన బిఆర్ ఎస్ గ్రామ , మండల నాయకులు....ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులుమాజీ సర్పంచులు , మాజీ చైర్మన్లు, యూత్ నాయకులు,కార్యకర్తలు, పార్టీ పెద్దలు,పాల్గొనడం జరిగినది...

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

వాంకిడి, నవంబర్ 9 (తెలంగాణ పత్రిక):

హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అజ్మీర శ్యామ్ నాయక్, వాంకిడి మండల యువ కాంగ్రెస్ నాయకుడు దీపక్ ముండే ఆదివారం పాల్గొన్నారు. వీరు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా బోరబొండ సహా పలు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నవీన్ యాదవ్ విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తరఫున అనుకూల వాతావరణం నెలకొన్నదని అన్నారు. నవీన్ యాదవ్ గెలుపుతో అభివృద్ధి పనులు మరింత వేగం



సంతరించుకుంటాయని పేర్కొన్నారు. ప్రజలు కాంగ్రెస్‌పై నమ్మకంతో ఓటు వేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ ప్రచార జోరు







శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 9.

కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ ప్రజలను ముంచే పార్టీలు, నిజమైన తెలంగాణ అభివృద్ధి కోసం ఈ ఉపఎన్నికల్లో బీజేపీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి నూతన శకానికి నాంది పలకాలని పిలునిచ్చిన.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈరోజు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్ పేట్ డివిజన్, నాలా నగర్ చౌరస్తా, ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో కేంద్ర సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ , చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్సీ అంజిరెడ్డి , బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి , మరియు ఇతర బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బి.ఆర్ ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు, 6 అబద్ధాలు , 66 మోసాలు తో గద్దెనెక్కిన ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి కొన్నిటిని కూడా సరిగా అమలు చేయలేక చేతులెత్తేసిన ఏకైక ప్రభుత్వమని, మహిళలకు పెళ్లికి రూ.లక్ష రూపాయిల డబ్బు, తులం బంగారం, నెలకు 2500 ఊసే ఎత్తడం లేదన్నారు, విద్యార్థులకు , యువతకు, 5 లక్షల విద్య భరోసా కార్డ్ , ప్రతి విద్యార్థినీకి స్కూటీ, 4 వేల నిరుద్యోగ భృతి హామీలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు, జాబ్ క్యాలెండర్ తో రూ. 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తా అన్నారు ఇంతవరకు ఎన్ని చేశారని నిలదీశారు, రోడ్ల విస్తరణ , డ్రైనేజ్ లైన్ల గురించి పట్టించుకునే నాధుడే లేదని, కాంగ్రెస్ ,బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజలను ముంచే పార్టీలని, నిజమైన తెలంగాణ అభివృద్ధి కోసం ఈ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారిని అఖండ మెజారిటీతో గెలిపించి నూతన శకానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర , జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (ఐఎల్‌సి) ను వెంటనే సమావేశపరచాలని సిఐటియు డిమాండ్

–శ్రమశక్తి నీతి – 2025ను వెంటనే ఉపసంహరించుకోవాలి : రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

–పటాన్ చెరులో సిఐటియు ఆధ్వర్యంలో సెమినార్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 9 తెలంగాణ పత్రిక

ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (ఐఎల్‌సి)ను వెంటనే సమావేశపరచాలని, కార్మిక వర్గానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "శ్రమశక్తి నీతి – 2025" నూతన లేబర్ పాలసీని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని ఐలా భవన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన "కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన లేబర్ పాలసీ (శ్రమశక్తి నీతి–2025)– కార్మిక వర్గంపై దాడి" అంశంపై జరిగిన సెమినార్‌లో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం



దొడ్డిదారిన లేబర్ కోడ్స్‌ను అమలు చేసేందుకే ఈ కొత్త పాలసీని తీసుకువచ్చిందని విమర్శించారు. ఇది పూర్తిగా కార్మిక వర్గానికి వ్యతిరేకమని, 26 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటిని నాలుగు లేబర్ కోడ్స్‌గా మలిచారని గుర్తు చేశారు. "శ్రమశక్తి నీతి – 2025" అనే పేరు గొప్పగా ఉన్నా, దాని అసలు ఉద్దేశం కార్మికులను కట్టుబానిసలుగా మార్చడమేనని అన్నారు. కార్మిక చట్టాలు ఉన్నప్పటికీ అమలు జరగకపోవడం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అభిప్రాయపడ్డారు. దేశంలోని కేరళ వామపక్ష ప్రభుత్వం తప్ప మిగతా రాష్ట్రాలు 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతున్నాయని, కేరళ ప్రభుత్వం మాత్రం లేబర్ కోడ్స్‌ను అమలు చేయబోమని ప్రకటించిందని చెప్పారు. ఈ కొత్త లేబర్ పాలసీ మనుస్మృతి ధోరణిలో ఉందని, అది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని విమర్శించారు. ఇది సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య వ్యవస్థల పునాదులను దెబ్బతీస్తుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే శ్రమశక్తి నీతి – 2025 పాలసీని ఉపసంహరించి, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌ను వెంటనే సమావేశపరచాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్మిక వర్గం ఐక్యంగా ఈ పాలసీని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్, కిర్బి యూనియన్ జనరల్ సెక్రటరీ వి.ఎస్. రాజు, నాయకులు మల్లేశ్, లఖన్, తలారి శ్రీనివాస్, శ్యాంబాబు, రాజిరెడ్డి, బిలాల్, జైపాల్, మహేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 9.

సమస్యల సాధనకై కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చెయ్యండి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ చేనేత రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 20 న చేనేత కమిషనర్ హైద్రాబాద్ గారి కార్యాలయం ముందు జరిగే ధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపు నిచ్చారు. వలిగొండ మండల కేంద్రంలో ధర్నాకు సంబందించిన కరపత్రాలను చేనేతకార్మికులతో కలసి ఆవిష్కరించ్చారు. అనంతరం వారు



మాట్లాడుతూ......చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని విమర్శించ్చారు. ఎన్నడూ లేని విధంగా నూలు రంగులు ముడిసరుకులపైనే కాక, నేసిన బట్టలపై కూడ పేరుతో పన్నులు వేసి పదేండ్ల కాలంలో మోడీ ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని , అనేక సంక్షేమ పథకాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడమే కాక, చేనేత హైండ్లుమ్ బోర్డు కూడ ఎత్తివేసిందని అన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫి ప్రకటించి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుందని, నిధులు కూడ విడుదల చేసినట్లు ప్రకటన చేసిన ప్రభుత్వం ఇప్పటికి అమలు చేయలేదని అన్నారు. నేతన్న భరోసా కాగితలకే పరిమితమైందని, పై సమస్యలను పరిష్కారించాలని కోరుతూ, ఈ నెల 20 న జరిగే కమిషనర్ కార్యాలయం ముందు హైదరాబాద్ లో జరిగే మహాధర్నాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గర్దాసు నర్సింహా, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం ఉపేందర్, నాయకులు దొంత శంకరయ్య, ఐటీపాముల కుమార్, బోడ ఈశ్వర్, గుంటి రమేష్, ముడిదొడ్ల శేఖర్, బోడ సౌజన్య, ముడిదొడ్ల కిరణ్ కుమార్, నర్మద, తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిసిటీ అసిస్టెంట్లు (వీడియో కెమెరామెన్, ఫోటోగ్రాఫర్) ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు దరఖాస్తుల ఆహ్వానం..

–కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్: జిల్లా నవంబర్ 9 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్), ఒక పబ్లిసిటీ అసిస్టెంట్ ( ఫోటోగ్రఫర్), ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 31 మార్చి 2026 వరకు పనిచేయుటకు గాను ఆసక్తి, అర్హత గల అభ్యర్థుల నుండి దరకాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు.పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఏపీ/ తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా జారీ చేసిన సినీ ఫోటోగ్రఫీ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పబ్లిసిటీ అసిస్టెంట్ ( ఫోటోగ్రఫర్) కొరకు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుండి ఫోటోగ్రఫీలో డిప్లమా లేదా ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి జర్నలిజం లో డిప్లమా అర్హత గల వారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు వరంగల్ జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఈ నెల 12 బుధవారం సాయంత్రం 5.00 గంటల లోగా విద్యార్హతల జిరాక్స్ కాపీలు జత చేసి తమ దరఖాస్తును సమర్పించాలని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు 27 వేల 130 రూపాయలు వేతనం చెల్లించబడుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మత రాజకీయాలను తిప్పికొట్టాలి

**- బండారు రమేష్ సిపిఎం రాష్ట్ర నాయకులు.**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 9.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల్లో అనైక్యత సృష్టిస్తున్న మత రాజకీయాలను తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ పిలుపునిచ్చారు ఆదివారం రోజున సంగెం ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి సాంస్కృతిక వైజ్ఞానిక శిక్షణ తరగతుల కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ప్రతి పౌరునికి ఉందని కానీ దాన్ని రాజకీయాలకు వాడుకోకూడదని చెప్తున్నప్పటికీ దేశానికి పాలకులుగా ఉన్న బిజెపి మతం పేరుతో దేశంలో



ప్రజల మధ్యన ఉద్రిక్తతలు సృష్టిస్తుందని అన్నారు మతం వేరని రాజకీయాలు వేరని దృష్టిని మర్చిపోయి పాలకులుగా ఉన్న వారే మతాన్ని రాజకీయాలకు ముడి పెట్టడం దుర్మార్గమని అన్నారు మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న రాజకీయ పార్టీల విధానాలను ప్రజలు అర్థం చేసుకోవడంతో పాటు దాన్ని ఓడించడమే ఏకైక కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా దేశపాక రవి వ్యవహరించగా, ఈ శిక్షణా తరగతుల్లో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటిపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం శాఖ కార్యదర్శి భీమనబోయిన జంగయ్య, పిఎన్ఎం జిల్లా మండల నాయకులు, గోషిక కరుణాకర్,గంటేపాక శ్రీకృష్ణ,మేడి ముకుంద,రాధారపు మల్లేశం,రుద్రపల్లి రామలింగం,ఏటెల్లీ నరసింహ,ఎర్ర వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే జీవో 34ను అమలు చేయాలి

**-యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం**

**-3 ఏండ్లు గడిచిన అమలుకు నోచుకోని జీవో అమలు**

**-నవంబర్ 10న కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నాని జయప్రదం చేయండి**

**-ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**

**తెలంగాణ భద్రకాళి వలిగొండ మండలం నవంబర్ 9.**

వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే జీవో 34ను అమలు చేయాలని నవంబర్ 10న జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నాని జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి వలిగొండ మండలం సెంటర్లో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని హాజరై జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 34 ద్వారా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మధ్య జిల్లాలో అందుబాటులో ఉన్న ఉద్యోగులను సర్దుబాటు చేసి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని 2022 డిసెంబర్ 2వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది. ప్రభుత్వం



జీవో ఇచ్చి 3 సంవత్సరాలు అవుతున్న అమలు కావడం లేదు.వికలాంగుల సంక్షేమం కోసం నిర్వహణ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ ను జిల్లా స్థాయిలో తిరిగి నియమించాలని ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతంలో వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా,శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసిన వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని గతంలో విడుదల చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసింది.జిల్లా స్థాయిలో వికలాంగులకు సమర్థవంతమైన సేవలు అందించడానికి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను విభజించాలని గత ప్రభుత్వం నిర్ణయం చేసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న జీవో నెం 34 అమలు కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వేలాది ఉద్యోగాలను కొత్తగా నియమించడం జరిగింది. వారిలో నుండి వికలాంగుల సంక్షేమ శాఖను అవసరమైన ఉద్యోగులను నియమించడానికి అవకాశం ఉన్న ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని గత ప్రభుత్వం హయాంలో అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగింది. పోరాటాలకు తలోగ్గి తెరాస ప్రభుత్వం జీవో విడుదల చేసింది. విడుదల అయిన జీవోను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుంది.లిరాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీవో నెం 34 ను అమలు చేయాలని నవంబర్ 10 నాడు భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి వలిగొండ మండల గౌరవ అధ్యక్షులు ఎర్ర బజార్ అధ్యక్షురాలు బర్ల పార్వతమ్మ కార్యదర్శి కందుల కృష్ణమూర్తి. మండల నాయకులు ఎంజమూరి. స్వామి మండల నాయకులు మోటే బుచ్చిబాబు ఎదురుగట్ల రవి ఎదురుగట్ల కొమరమ్మ తదితరులు పాల్గొన్నారు

# చట్టం గురించి అందరికి తెలియాల్సిన అవసరం ఉంది

**కామారెడ్డి, నవంబర్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

న్యాయ సహాయ కేంద్రం, న్యాయ కళాశాల హైద్రాబాద్ , కామారెడ్డి జిల్లా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సహకారంతో, జాగృతి (జస్టిస్ అవేర్‌నెస్ ఫర్ గ్రాస్‌రూట్స్ ఇన్ఫర్మేషన్ అండ్ ట్రాన్స్‌పరెన్సీ ఇనిషియేటివ్) పథకం 2025పై న్యాయ అవగాహన కార్యక్రమాన్ని, మహిళా కార్మికులు స్వయం సహాయక సభ్యుల కోసం జాన్ సున్వై కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమం లీగల్ సెల్ సర్వీస్ ఆధ్వర్యంలో తెలంగాణలోని కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలం, గజ్యనాయక్ తాండాలోని రైతు వేదిక హాల్‌లో జరిగింది. ఈ చట్టపరమైన అవగాహన కార్యక్రమం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకునే జాతీయ న్యాయ సేవల దినోత్సవం నాడు నిర్వహించబడుతుంది. ఈ రోజు ఉద్దేశ్యం పౌరులందరికీ న్యాయం సమానంగా పొందేలా చూడటం గురించి అవగాహన కల్పించడం, అలాగే లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం, 1987 ప్రకారం పౌరులకు తమకు ఉండే హక్కులపై అవగాహన పెంచడం. దేశవ్యాప్తంగా, ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని లీగల్ ఎయిడ్ క్యాంపులు, లోక్ అదాలత్‌లు మరియు అవగాహన కార్యక్రమాలు వంటి వివిధ కార్యకలాపాలు నిర్వహించబడతాయి.



ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి శ్రీమతి టి. నాగరాణి, అలాగే కామారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నందా రమేష్, పాల్గొన్నారు. తన ప్రసంగంలో, డి ఎల్ ఎస్ ఏ కార్యదర్శి జాగృతి పథకంపై దృష్టి సారించి, మహిళలు మరియు పిల్లలు, షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలు సభ్యులు, పారిశ్రామిక కార్మికులు, ప్రకృతి వైపరీత్యాలు, హింస లేదా పారిశ్రామిక ప్రమాదాల బాధితులు, వికలాంగులు, నిర్బంధంలో ఉన్న వ్యక్తులు, నిర్దేశించిన ఆదాయ పరిమితి కంటే తక్కువ ఉన్నవారు మరియు అక్రమ రవాణా లేదా బలవంతపు శ్రమ బాధితులకు ఉచిత న్యాయ సహాయ సేవల లభ్యతను వివరించారు. లీగల్ ఎయిడ్ సొసైటీ అధ్యాపకులు విద్యార్థులు మహిళల భద్రత మరియు హక్కులపై ఒక పోస్టర్‌ను ప్రదర్శించారు మరియు ఈ సమస్య పట్ల దేశం యొక్క నిబద్ధతను నొక్కి చెప్పడానికి ఒక స్కిట్‌ను ప్రదర్శించారు. మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ బహుళ జాతీయ కార్యక్రమాల ద్వారా మహిళలకు అవగాహన కల్పించారు. వన్ స్టాప్ సెంటర్ - సఖిచట్టపరమైన సహాయం, వైద్య సహాయం, మానసిక సలహా తాత్కాలిక ఆశ్రయం అందిస్తుంది. యూనివర్సల్ ఉమెన్ హెల్ప్‌లైన్ (181), 24ఐ7 అత్యవసర మద్దతు. అత్యవసర ప్రతిస్పందన సహాయ వ్యవస్థ (112): తక్షణ పోలీసు, అగ్నిమాపక లేదా వైద్య సహాయం కోసం. పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల గురించి ఫిర్యాదుల కోసం ఆన్‌లైన్ వేదిక అయిన షీ-బాక్స్. జాతీయ మహిళా కమిషన్ హెల్ప్‌లైన్ 7827170170, హెల్ప్‌లైన్: 15100 ు ఉచిత చట్టపరమైన సేవలు మరియు సహాయం గురించి వివరించారు. చివరిగా, జాన్ సున్వై మహిళా కార్మికులు సభ్యులకు, వేతనాలు, సామాజిక భద్రత మరియు భద్రతకు సంబంధించిన సమస్యలను కామారెడ్డి జిల్లా కార్యదర్శి వారు పరిష్కరించారు. ఈ కార్యక్రమ0 నిర్వహించుటకు ఐఎఫ్ హెచ్ ఈమేనేజ్మెంట్ వారు నిధులు సమకూర్చారు.

# బీజేపీ లంకల దీపక్ రెడ్డి గెలుపుకోసం విస్తృత ప్రచారం

**-బోరబడ్డ ఎన్నికల ప్రచారంలో ఈటల రాజేందర్ మర్రి శశిదర్ రెడ్డి**

**-జిల్లా అధికార ప్రతినిధి పోత గోని జిల్లా అధికార ప్రతినిధి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 9 తెలంగాణ పత్రిక**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక సందర్భంగా బోరబండ డివిజన్ పరిధిలో బిజెపి అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి గారి గెలుపు కోసం విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్, బిజెపి సీనియర్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ గారు మాట్లాడుతూ గతంలో పదేళ్లు అవినీతి పాలన సాగించిన BRS ప్రభుత్వాన్ని చూసారు, గత రెండు సంవత్సరాల నుండి అబద్దపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూస్తున్నారు.ఈ రెండు పార్టీల పాలనలో విసిగిపోయిన ప్రజలు ఈ ఉపఎన్నికతో బిజెపి పార్టీని గెలిపించి ఆ రెండు పార్టీల అహంకారానికి అడ్డుకట్ట వేయాలని జూబ్లీహిల్స్ ప్రజలు చూస్తున్నారు.కాబట్టి ఈ



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి గెలవబోతున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఇంచార్జ్ మర్రి మాధవరం కాంతారావు, మోహన్ రెడ్డి, ఇంచార్జ్ తాడూరి శ్రీనివాస్,రామాంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు,శక్తి కేంద్ర ఇంచార్జ్ కేతినేని సరళ గారు,రఘుపతి గౌడ్ రాజిరెడ్డి వేణుగోపాల్,క్రాంతి కుమార్ మరియు ఇతర నాయకులు స్థానిక కార్యకర్తలు.

# వైభవంగా లింగమయ్య దేవాలయంలో రెండవ రోజు కొనసాగిన పూజలు.



**కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 9.**

కోటగిరి మండలంలోని లింగాపూర్ శివారులో అడికేష్ లింగమయ్య దేవాలయంలో వైభవంగా ఆలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా రెండవ రోజు కొనసాగాయి. ఆలయంలోని ధ్వజస్తంభ పూజలు ఆలయదాత దంపతులు ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు ఆలయంలో దేవి హెూమం రుద్రహెూమం కలశ ఆరాధన పుష్ప పత్ర పూజలు నిర్వహించారు భక్తుల కొరకు మహానధాని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు గుడిమెట్ మహాదేవ్ స్వామి బాలయోగి కృష్ణ మహారాజ్ హాజరై భక్తులకు ప్రవచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 09, తెలంగాణ పత్రిక**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ఉన్నత ప్రాథమిక పాఠశాలలో 2008-09 సంవత్సరం 10 వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా




ఒకరినొకరు ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అలాగే విద్యాబుద్దులు నేర్పిన గురువులను తలచుకున్నారు. చదువుకున్న పాఠశాలకు విద్యార్థుల సౌకర్యాలకు తమ వంతు అభివృద్ధిలో పాలుపంచుకుంటామని ప్రతిజ్ఞ చేసారు.ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో వినోద్, మధు, నాగరాజు, నాగేశం, నవీన్, రాజు, నరేష్, ప్రతాప్, కార్తీక్, రాజశేఖర్, సంగీత, రజిత, ప్రియాంక, సంపూర్ణ, పద్మశ్రీ, అనూష, మమత, శ్రీలత, పాల్గొన్నారు.

# యాదవ సంఘం అధ్యక్షుడిగా గజ్జి దర్గయ్య విజయం

**-భారీ మెజారిటీతో గెలుపు గ్రామంలో విజయోత్సవాలు**



**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :**

తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో గజ్జి దర్గయ్య ఘన విజయం సాధించారు. భారీ మెజారిటీతో గెలుపొందిన దర్గయ్య విజయం గ్రామంలో ఆనందోత్సాహాల వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సవ్యంగా పూర్తయింది. ఫలితాలు వెలువడగానే గ్రామంలోని యువత, నాయకులు, సంఘ పెద్దలు మేళతాళాలతో విజయోత్సవాలు నిర్వహించారు. పూలమాలలతో దర్గయ్య ని ఘనంగా సత్కరించారు. తదనంతరం నిర్వహించిన సభలో మాట్లాడిన నాయకులు, దర్గయ్య రి నిష్పక్షపాత సేవా ధోరణి, సంఘాభివృద్ధిపట్ల అంకితభావం, యువతకు ఇచ్చిన ప్రాధాన్యత ఈ విజయానికి మూలకారణమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గజ్జి దర్గయ్య మాట్లాడుతూ...సంఘాభివృద్ధి, యువత ప్రోత్సాహం, గ్రామ ఐక్యత ఇవే నా ప్రాధాన్యతలు. నాపై నమ్మకం ఉంచిన ప్రతి సభ్యునికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తాను అన్నారు.దర్గయ్య విజయంతో చర్లపాలెం గ్రామం ఉత్సాహభరితంగా మారింది.

# జోనల్ లెవెల్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ



(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల- కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ జోనల్ లెవెల్ పోటీలలో మిరుదొడ్డి మండలం అల్వాల - పెద్ద చెప్యాల కూడలిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ రఘునందన్ రావు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 6 నుంచి 8 వరకు మానకొండూరులో జరిగిన 11 వ జోనల్ లెవెల్ పోటీలలో రామ్ సింగ్, నితిన్, అరవింద్ లు అథ్లెటిక్స్ లో బంగారు పథకాలు సాధించారన్నారు. పలు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరామ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిల ప్రతిభ



తెలంగాణ పత్రిక నవంబర్ 09:

జోనల్ స్థాయి క్రీడల్లో మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు ప్రతిభను కనబరిచి సత్తా చాటారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సందరాజా స్వరూప తెలిపారు. ఆదివారం స్వరూప మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఈనెల 5 నుండి 8 వరకు జరిగిన క్రీడల్లో విద్యార్థినిలు ప్రతిభను కనబరిచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని తెలిపారు. 14 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల లోపు విద్యార్థినీలకు నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడల్లో అథ్లెటిక్స్, కోకో, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లో ప్రతిభను కనబరిచి ఆల్ రౌండర్ గా నిలిచారని తెలిపారు. క్రీడారంగాల్లో మొదటి, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారని అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతివను కనబరిచి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని ఆకాంక్షిస్తూ జోన్ స్థాయి క్రీడల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీలను ప్రిన్సిపాల్ స్వరూపతో పాటు వైస్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి, పిడి షేక్ రేష్మ, పిటి నాగపూర్ణులతో పాటు ఉపాధ్యాయులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్-విజయవాడ హైవేపై రోడ్డు ప్రమాదం



(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:

నల్గొండ జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం బ్రిడ్జిపై ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న బీఎండబ్ల్యూ కారు ముందున్న లారీని వేగంగా ఢీ కొట్టి అదుపుతప్పింది. అదే వేగంతో ముందుకు దూసుకెళ్లి ఎదురుగా వస్తున్న స్విఫ్ట్ కారుపై పడిపోయింది. ఈ ఘటనలో రెండు కార్లలో ఉన్న పలువురు గాయపడ్డారు.రోడ్డు ప్రమాదం కారణంగా కొయ్యలగూడెం బ్రిడ్జి వద్ద ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది. పమాద సమాచారం అందుకున్న చౌటుప్పల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.మన్మథ కుమార్ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రి తరలించి జాతీయ రహదారిపై స్తంభించిన వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.జాతీయ రహదారిపై తరచుగా ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. తక్షణమే జాతీయ రహదారిని ఎనిమిది వరుసల జాతీయ రహదారి ఏర్పాటు చేస్తే కానీ ఇక్కడ ఇబ్బందులు తప్పేటట్లు లేవని స్థానికులు కోరుతున్నారు.

# తొర్రూరు ఎస్సీ హాస్టల్‌లో వసతుల కోసం విద్యార్థుల అల్లాడింపు







-బెడ్లు లేవు ఫ్యాన్లు పనిచేయవు బాత్రూమ్‌ల్లో నీటి బొట్టు లేదు

-వార్డెన్‌కి పలు సార్లు ఫిర్యాదులు - స్పందన సున్నా

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి

తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం దయనీయ స్థితిలో ఉంది. ప్రభుత్వ నిధులతో నడుస్తున్న ఈ హాస్టల్ విద్యార్థులకు వసతి గృహం అన్న పేరు మాత్రమే మిగిలింది. వాస్తవానికి మాత్రం అక్కడ వసతుల్లేవు,విద్యార్థులు చదువుకోవడానికి, నివసించడానికి అనుకూలమైన వాతావరణం దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు బయటికి చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది. హాస్టల్ గదుల్లో బెడ్లు లేక ఇబ్బంది పడుతూ విద్యార్థులు నిద్రిస్తున్నారు. లైట్లు పనిచేయక రాత్రివేళ చీకటిలోనే పాఠాలు చదవాల్సి వస్తోంది. ఫ్యాన్లు పనిచేయక వేసవి రోజుల్లో ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. కొన్ని ఫ్యాన్లు పూర్తిగా పాడైపోయినా, మరికొన్ని పనిచేయక కేవలం ఊడిపోయిన రెక్కలతో వేలాడుతున్నాయి. గదుల తలుపులు పాడైపోవడంతో దోమలు, పాములు, ఎలుకలు స్వేచ్ఛగా తిరుగుతున్నాయని వారు చెబుతున్నారు. అంతేకాదు, హాస్టల్‌లోని బాత్రూమ్‌లు, టాయిలెట్‌ల పరిస్థితి మరింత దారుణంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. నీటి సరఫరా లేక స్నానం చేయడానికి, టాయిలెట్ ఉపయోగించడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శుభ్రత లేక దుర్వాసనతో వాతావరణం అసహనంగా మారిందని వారు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులపై విద్యార్థులు పలుమార్లు హాస్టల్ వార్డెన్‌కి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. మేము హాస్టల్‌లో చదువుకోవడానికి వచ్చాం కానీ ఇక్కడ జీవించడమే కష్టంగా మారింది. సమస్యలు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు కూడా హాస్టల్ పరిస్థితులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులు మంజూరవుతున్నయ లేదా..? అయితే వాటి వినియోగం ఎక్కడ జరుగుతోందో ప్రజలకు సందేహంగా మారిందని వ్యాఖ్యానిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని హాస్టల్‌లో ప్రాథమిక వసతులను కల్పించాలని తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# నిమ్మకు నీరుఎత్తని పోలీసు ఉన్నత అధికారులు

-అవినీతి అధికారులపై చర్యలేవి...?

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 09:

నగరంలో కొంతమందిపోలీసు అధికారుల తీరు, వ్యవహార శైలి ఆ శాఖకు చెడ్డపేరుతో తెచ్చిపెడుతోంది. ఇటీవల కాలంలో పోలీసు అధికారులు చేస్తున్న అనేక అక్రమాలు, అవినీతి ఒక్కటొక్కటిగా బయటపడుతున్నాయి. సామాన్య ప్రజలను బెదిరించడం, వారిపై అక్రమ కేసులు బనాయిస్తామంటూ వేధించివసూళ్లు చేయడం, సివిల్ కేసుల్లో జోక్యం చేసుకోవడం ఇలానే అనేక విషయాల్లో తలదూర్చి వసూల్ల పర్వానికి తెరలేపుతున్నారు. ఇలాంటి అధికారుల వ్యవహార శైలి ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లినా వారు స్పందించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇటీవల ఉత్తర మండలం పరిధిలోని ఠాణాకు కొత్తగా వచ్చి విధులు నిర్వహిస్తున్న ఓ సబ్ ఇన్స్పెక్టర్ అనేక అక్రమాలకు




పాల్పడుతున్నట్లు బహిరంగంగానే ఆరోపణలు వస్తున్నా శాఖ పరమైన చర్యలు మాత్రం తీసుకోవడం లేదంటున్నారు. సదరు ఎస్ఐ గతంలో పని చేసిన చోట (స్పా) మర్దన కేంద్రాల ప్రోత్సహించి నిర్వాహకులను నుంచి భారీగానే దండుకున్నాడనే ఆరపణలు ఉన్నాయి. సైబరాబాద్, హైదరాబాద్ సరిహద్దు ప్రాంతానికి బదిలీ కాగానే తన అనుచరగణంతో అక్కడ కూడా స్పా కేంద్రాన్ని ప్రారంభించినట్లు స్థానిక ప్రజలకు నుంచి గుసగుసలు కనిపిస్తున్నాయి. ఇదే మండలంలోని మరో ఇన్స్పెక్టర్ సెటిల్మెంట్లు,షాపింగ్మాల్స్ దగ్గరి కెళ్లి వసూళ్లకు పాల్పడుతున్నట్టు సమాచారం. పోలీస్ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా క్రమశిక్షణా రాహిత్య చర్యలు,అధికార దుర్వినియోగానికి పాల్ప డిన పోలీసులను ఎవరైనా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని,సంబంధితులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసు కుంటామని,అధికారులు చెబుతున్నా ఇలాంటి కొంత మంది అవినీతి అధికారుల విషయంలో శాఖ పరమైన చర్యల తీసుకోపోవటం ఆశ్చర్య కలిగిస్తుందంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

# ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద ఇంటి విద్యార్థినికి ఆర్థిక సహాయం

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ఎల్లయ్య మార్తమ్మ దంపతుల కుమార్తె సబిత నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి సిద్దిపేట ఆర్విఎం మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. ఎల్లయ్య మార్తమ్మ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. చాలా పేద కుటుంబం కావడంతో వారి కుమార్తె సబితకు మెడికల్ కళాశాలలో చేర్పించడానికి ఆర్థిక సహాయం అందించాలని దాతలను



కోరడంతో వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సభ్యులు వెంటనే స్పందించి ఎంబిబిఎస్ కళాశాలలో చేరడానికి కావలసిన ఆర్థిక సహాయం 40 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు వీరశేఖర్ జర్నలిస్టు షేక్ ఆరిఫ్, మచ్చా వెంకటేశ్వర్లు, సైదా హుస్సేన్, కానిస్టేబుళ్లు ఒగ్గు వెంకటేశ్వర్లు వీరాంజనేయులు జేఎల్ఎం రాగ్యా నాయక్, ఆర్ఎంపీ వైద్యులు ఓర్సు శ్రీనివాస్ గ్రామ పెద్దలు చిలుక విద్యాసాగర్ సామాజిక కార్యకర్త ఫర్వేజ్ ఎలిమినేటి అంజి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉదారతను చాటిన స్నేహబంధం..

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:

వారంతా చిన్ననాటి స్నేహితులు, అంతా కలిసి మెలిసి చదువుకున్నారు. పెరిగి పెద్దయ్యాక, ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు మృతి చెందాడని తెలుసుకుని చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పంతో, బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపారు. తమకు చేతనైన సాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు.



ఈ మేరకు సేకరించిన నగదు మొత్తాన్ని స్నేహితుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పోచారం శివారు భద్రు తండాకు చెందిన ధరావత్ సోమాని (41) ఇటీవల గడ్డి మందు తాగి మృతి చెందాడు. 1997-98 పదో తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు కలిసి రూ. 21 వేలు స్నేహితుడి భార్య అనిత, కుమారుడు వేణు కు అందజేశారు. స్నేహితుడితో ఉన్న జ్ఞాపకాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కొమరమల్లు, సంపత్, రాము, సోమన్న, శ్రీనివాస చారి, లక్ష్మణ్, మేనక, రోజా, లలిత, కళ్యాణి, నాగమణి, ఉదయ్, కుమార్, నరేష్, రమేష్, చంద్రశేఖర్, శ్రీను, సతీష్, శ్రీను, మురళి, సుధాకర్, రమేష్, రామకృష్ణ, గోపాల్, స్వామి, ఎర్రన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ ఎఫెక్ట్.. అరటి రైతు ఆగం

(తెలంగాణ పత్రిక)ప్రతినిధి:

ఇటీవల వచ్చిన మొంథా తుఫాను, అతిభారీ వర్షాల వల్ల తెలుగు రాష్ట్రాల్లోని పంటలు విపరీతంగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో అరటి రైతులు కూడా పూర్తిగా పంట కోల్పోయారు. తుఫాను, భారీ వర్షాల ప్రభావంతో తోటలు విరిగి, పడిపోయాయి. దీంతో రైతులకు తీరని నష్టం మిగిలింది. వర్షాలతో అరటి నాసిరకంగా మారడంతో కొనే నాథుడే




కరువయ్యారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో అరటికి భారీ ఉంటూ.. రైతులకు మంచి లాభాలు వస్తాయి. కానీ ఈ ఏడాది మాత్రం తీవ్ర నష్టాలు చూడాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. గత ఏడాది కర్పూర రకం అరటి ఒక గెలకు రూ.500 ఉండగా.. ఈ ఏడాది అది ఏకంగా రూ.200 కు పడిపోయింది. దీంతో తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143